జమీన్ రైతు

Regd. No. [illegible]
స్థాపితం: 1930
సంపుటి [illegible] సంచిక 26
27-6-1986
శుక్రవారం
10 పేజీలు: రూపాయి

స్థాపకులు: నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి

పిడబ్ల్యూడిలో టెండర్ల వేలంపాట!

మా ప్రత్యేక విలేఖరి

నెల్లూరు పి. డబ్ల్యు. డి. ఆఫీసు మళ్లీ రచ్చకెక్కింది; మరోసారి పట్టపగలు నిలువుదోపిడీకి సన్నద్ధమౌతూంది. తుఫాను రిపేర్లకోసం, వరదలవల్ల పడ్డ గండ్లు పూడ్చడంకోసం ప్రభుత్వం మంజూరుచేసిన దాదాపు కోటిరూపాయల పనులను కేటాయించడంలో పెద్దఎత్తున కుంభకోణాలుజరుగుతున్నట్లు అలజడిగా వుంది.

గత నవంబరు తుఫానుకు, మొన్న జనవరి అకాలవర్షాలకు జిల్లాలో పి. డబ్ల్యు. డి. చెరువులు, కాలువలకు జరిగిన నష్టం పూడ్చుకోవడానికి వివిధ పద్దులక్రింద ప్రభుత్వం లక్షలాది రూపాయల నిధులు విడుదలచేసిందట. ఈపనులన్నింటినీ చేపట్టడానికి పి. డబ్ల్యు. డి. అధికార్లు టెండర్లు పిల్చారట. రోజుకు దాదాపు 15, 16 లక్షల రూపాయల విలువైన పనులకు టెండర్లు స్వీకరిస్తున్నారు. 23 తేది నుంచి 30 తేది వరకు నిత్యంజరుగుతున్నదట ఈ కార్యక్రమం.

తుఫాను నిధులు మరోసారి స్వాహా కాబోతున్నాయా ?

అయితే ఏఏ పనులకు ఎప్పుడెప్పుడు టెండర్లు జరుగుతున్నాయో, ఎంతెంత మొత్తాలకు టెండర్లు పిల్చారో, వాటి వివరాలేమిటో వెల్లడించడానికి అధికారులు ఇష్టపడడంలేదు. వీటికి సంబంధించి ఏ చిన్న విషయం అడిగినా ఇంజనీర్లందరూ మూకుమ్మడిగా, 'మాకు తెలియదు' అనే రెడీమేడ్ సమాధానం చెప్తున్నారు.

కాని, పి డబ్ల్యు డి ఆఫీసులో మాత్రం ఈ టెండర్ల భాగోతం 'సంత' వలె వుంది. ప్రతిపనికి కాంట్రాక్టర్లు, ఆఫీసు ఆవరణంలోనే వేలంపాట పెట్టుకుంటున్నారు. ఎక్కువ పాడుకున్నవారు, తక్కినవారి చేతిలోని టెండరు ఫారాలు పెరుక్కొని, తమదొక్కటే అధికరేట్లు వ్రాసి పెట్టెలో వేస్తున్నారు; పేరుకు, ఒకటో, రెండో డమ్మీ టెండర్లు కూడా వేస్తున్నారట. ఇదంతా బహిరంగమే. ఇంజనీర్లు, సిబ్బంది ఎదుటే జరుగుతూంది. కొందరికో అధికారులే కాంట్రాక్టర్ల వెనకచేరి, ఎంత రేటు వరకు పాట పెంచవచ్చో, సలహాలిస్తున్న సాక్ష్యాలూ వున్నాయట.

మరీ విడ్డూరమేమిటంటే ఒకరిద్దరు ఇంజనీర్లు నిస్సిగ్గుగా, నిర్భయంగా తమ ఆఫీసుగదులలోనే ఈ పాటలు జరుపుకోనిస్తున్నారట. కొందరైతే, తమకునచ్చిన వారికే పని ఇప్పించడంకోసం, తక్కిన కాంట్రాక్టర్లను బెదరిస్తున్నారట. వివరాలు మాకు పూర్తిగా అందడంలేదుకాని, రాపూరుతాలూకా తెగచర్ల చెరువు రిపేరు పనికి సంబంధించి ఇటువంటి విచ్చలవిడితనమే జరిగిందని తెలుస్తున్నది.

దీనికి 17 మంది కాంట్రాక్టర్లు టెండరు పెట్టాలని అనుకున్నారట; అయితే వారిలో కేవలం ముగ్గురే టెండర్లు దాఖలు చేశారట. కాని, ఒక ఇంజనీరు వెంటనే, టెండర్లు వేసినవారిలో ఒక కాంట్రాక్టరును తన గదికి పిలిపించుకొని, 'తనకు తెలియకుండా ఎవరో టెండరును పెట్టెలో వేశారని' వ్రాయించుకుని, దాన్ని ఉపసంహరింపచేశారట. ఆ కాంట్రాక్టరు, ఆ ఇంజనీరుతో తనకుగల ఇతరపనుల మొగమోటానికిభయపడి లొంగిపోయాడని తెలుస్తూంది. ఇంత బలవంతంచేయడానికి కారణం- టెండరు వేసిన ముగ్గురిలో ఒకటి డమ్మీ అట; రెండవది ఇంజనీరు గారి స్వంతమట.

ఈ వారంలో జరుగుతున్న టెండర్లన్నింటిలోనూ ఇటువంటి గోల్మాలే జరిగిందని చెప్తున్నారు. ప్రతి పనికి ఒకటి రెండుకు మించి టెండర్లు పడకపోవడం, అవికూడా ఎస్టిమేట్ ధరలకు కొద్దిగా తక్కువగానో, లేదా ఎక్కువగానో వుండడం, ఈ ఆరోపణలు నిజమేమోనన్న అనుమానానికి ఆస్కారం కల్పిస్తున్నాయి. టెండర్లు నిజాయితీగా, చట్టప్రకారం నిర్వహిస్తే ప్రతిపనీ దాదాపు 10, 15 శాతం తక్కువగా చేయడానికి కాంట్రాక్టర్లు సిద్ధపడతారని, ఈగోల్మాల్ ఉదంతాలవల్ల, దాదాపు 10 లక్షల రూపాయలు వృధా అవుతున్నాయని కొందరు ఇంజనీర్లే ఒప్పుకుంటున్నారు.

ఇప్పుడు జరుగుతున్న గోల్మాల్ టెండర్లతోనే ఆగుతుందని పసిపిల్లవాడుకూడా నమ్మడు; టెండర్లలోనే ఇంత జరిపెగించిన అధికార్లు, పనులు చేయించడంలో, బిల్లులు చేయడంలో ఇంకెంత విశృంఖలంగా వ్యవహరిస్తారో సులభంగా వూహించుకోవచ్చు. అవినీతికి పాల్పడితే మంత్రులనే దండిస్తానంటున్న ఎన్టీఆర్

ఈ గోల్మాల్ ఉదంతంపై తక్షణం దర్యాప్తు జరిపించకుంటే, ఖర్చు పెట్టనున్న కోటిరూపాయలూ ఎంచి ఏట్లో పోసినట్లవుతుంది.

మొన్నటికిమొన్న కనిగిరి రిజర్వాయర్ క్రింద రెండవ పంటకు ఒక ఇంజనీరు నీళ్ళమ్ముకున్నాడని కోవూరు తాలూకా అంతా పెద్దఎత్తున ఆందోళన చెలరేగితే, పట్టించుకున్నవారులేరు, కలెక్టరుగారే స్వయంగా జి. ఏ. సభావేశంలో ఆ అధికారులందరి యెదుట పి డబ్ల్యు డి ఎస్.ఇ. ని చీవాట్లుపెట్టినా చర్యమాత్రం జరగలేదు. ఆ ఇంజనీరు జిల్లామంత్రికి అంతరంగికుడుకావడంతో, ఆయన చేసిన పాపాలన్నీ హరిహరమైపోయాయి. అధికారులు రాజకీయవాదులు అంత నిర్లజ్జగా ప్రవర్తిస్తున్నారు; ఈ దౌర్భాగ్యపుపరిస్థితులలో ఎన్నిగోల్మాల్లు జరిగినా, ప్రజాధనం దిగమింగేవారికి ప్రమాదం వుంటుందనుకోవడమేభ్రమ!

ఎన్ని ప్రభుత్వాలు మారినా, ఎన్ని దర్యాప్తులు జరిగినా, పత్రికలు ఎంత అరిచిగీపెట్టినా, ప్రజలు ఛీకొట్టినా

—కొరవ 8 వ పేజీలో



ఫోన్స్: 5337, 6210

శ్రీరామ్ ఇన్వెస్ట్‌మెంట్స్

SHRIRAM INVESTMENTS — YOUR FINANCIAL FRIEND IN NEED

శ్రీ ప్రకాష్ కాంప్లెక్స్
3/9 స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు-2

సంతృప్తులైన ఖాతాదారుల, శ్రేయోభిలాషుల ఆశీస్సులతో దినదినాభివృద్ధి చెందుతున్న 'శ్రీరామ్ ఇన్వెస్ట్‌మెంట్స్' సంస్థ తమ ఖాతాదారుల సౌలభ్యముకొరకు తమ కార్యాలయమును జులై 4 తేది నుండి శ్రీ ప్రకాష్ కాంప్లెక్స్ 3/9 స్టోన్‌హౌస్‌పేట, నెలూరు-2. (ఆంధ్ర బ్యాంకు మిద్దెపైన) లోని నూతన భవనమునకు మార్చబడుచున్నది.

ఈ శుభసందర్భమును పురస్కరించుకొని మా కంపెనీలో రు. 5000/- పొదుపు చేసిన వారికి 'హామ్లిన్స్ జూనియర్ ఎన్‌సైక్లోపీడియా' ఉచితముగా బహూకరించబడును. ఈ అవకాశము జులై 4వ తేదిన 'డిపాజిట్' చేసినవారికి మాత్రమే పరిమితము.

పొదుపు మొత్తంయొక్క కాలపరిమితి	ప్రతినెలా యిచ్చు వడ్డీ రేటు	6-నెలలకు ఒక సారి యిచ్చు వడ్డీ రేటు	పొదుపు మొత్తము కాలపరిమితి ముగిసిన పిదప యిచ్చు వడ్డీ రేటు
1) 1 సంవత్సరము	14%	15%	15.5%
2) 2 సంవత్సరములు	14.5%	16%	17.5%
3) 3 సంవత్సరములు	15%	17%	20%

మా ప్రత్యేక పొదుపు పథకముద్వారా మీ పొదుపు మొత్తము కేవలము $4\frac{1}{2}$ సంవత్సరములలో రెట్టింపు కాగలదు.

శ్రీరామ్ సంస్థలలో పొదుపు చేయండి! సిరిసంపదలతో తులతూగండి!!

భవన నిర్మాణంలో భువనమంతా వ్యాపిస్తున్న భాగ్యవంతుడు

తిక్కవరపు సుబ్బరామరెడ్డి



సుబ్బరామరెడ్డి

శ్రీమంతుడే కాదు, సాంస్కృతిక వసంతుడు కూడా!

ఆలగం వెంగళరావు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఒక మిత్రుడితో అన్నాడట-ఈ నెల్లూరు రెడ్లు నా దగ్గరకు పని వుందని వచ్చారంటే, అది తప్పకుండా కాంట్రాక్టుల పనే అయివుంటుంది-అని! ఆయనే అన్నాడట - కాంట్రాక్టుల రంగంలో వీరేదో స్పెషలైజ్ చేసినట్టున్నారే. లేకుంటే అండమాన్ దీవుల్లో టెండర్ పిల్చినా వీరక్కడికి తయారు- అని. వెంగళరావు అని వుండకపోయినా, అది అక్షరాలా సత్యమే! పదేళ్ళ క్రితం వరకు నెల్లూరు సంపన్నులు వ్యవసాయం వదలి మరొక వ్యాపకానికి వెళ్ళారంటే అది మైకానో, కాంట్రాక్టు తప్ప వేరుగా వుండదు. మైకాపరిశ్రమ చరిత్ర త్రిప్పి చూస్తే, చేతులు కాల్చుకొని కొంపగుల్ల చేసుకున్నవారు, ఐశ్వర్యవంతులైనవారు తెరి వెనుకగా కన్పిస్తారు కాని, కాంట్రాక్టుల గతచరిత్ర మాత్రం కోటీశ్వరుల జాబితాయే ఎక్కువగా కన్పిస్తుంది. అటువంటి శ్రీమంతులలో ప్రథముడు శ్రీ తిక్కవరపు సుబ్బరామరెడ్డి.

నిజానికి, పారిశ్రామికవేత్తల శీర్షికలో ఆయన పరిచయమేమిటన్న ప్రశ్న ఉత్పన్నంకావచ్చు, చాలామందికి; కాని సుబ్బరామరెడ్డి వృత్తిరీత్యా కాంట్రాక్టరే కాని, ప్రవృత్తిరీత్యా పారిశ్రామికుడే! నిత్యం పరిశ్రమించే తత్వం కలవాడని కాదు; కాంట్రాక్టులనుకూడా ఒక పరిశ్రమగా మార్చివేయించిన వాడాయన.

నిర్మాణ కార్యక్రమాన్ని పరిశ్రమగా మలచకుంటే, సుబ్బరామరెడ్డి ఇప్పటికీ, ఎప్పటికీ సాదా కాంట్రాక్టరుగానే వుండే వారు; భవన నిర్మాణాలలో తన ప్రమేయాన్ని భువనమంతా వ్యాపింపజేయగలిగేవాడు కాదు. ఈరోజు గాయత్రీ ఇంజనీరింగు కంపెనీ కట్టడాలపనిలో నిమగ్నం కాని రాష్ట్రంలేదు. పశ్చిమ బెంగాల్ నుంచి మహారాష్ట్ర వరకు, ఆంధ్రప్రదేశ్ నుంచి ఉత్తరప్రదేశ్ వరకు దేశమంతా పరచుకొనిపోయివుంది, సుబ్బరామరెడ్డి కంపెనీ! దేశంలో ఏ మారుమూల ఎంత పెద్ద ప్రాజెక్టు చేపట్టినా, అక్కడ లా ఈయన తయారు; బంగ్లాదేశ్ సరిహద్దులలో కూడా ఒక బ్రహ్మాండమైన నిర్మాణం చేస్తున్నారట.

దేశంలోకూడా ఆగడంలేదు- అతి త్వరలో విదేశాలలో కాంట్రాక్టులు చేపట్టడానికికూడా సుబ్బరామరెడ్డి సన్నాహాలు చేస్తున్నారు.

ఆయన పనులన్నీ, ఆయనవున్నా లేకపోయినా 'యాంత్రికంగా' జరిగిపోవడమే కాదు. 'యంత్రాల'తోనే జరుగుతాయి. కంప్యూటర్లవంటి నవీన పారిశ్రామిక పరికరాలన్నింటినీ వినియోగిస్తున్నారు పైపెచ్చు, ఒకేసారి వివిధ రాష్ట్రాలలో పదులకోట్లలో నడిచే పనులను హైదరాబాదులోవుండే పర్యవేక్షించడానికి ఒక ఆధునిక కంప్యూటర్ వ్యవస్థ కూడా నెలకొల్పివున్నారట, ఆయన.

అందువల్ల రాష్ట్రంలోని బిల్డర్స్ అసోసియేషనుకు ఆయన అధ్యక్షుడు, నిర్వాహకుడుకూడా! ఆయన కంపెనీలో దాదాపు 10 వేలమంది ఉద్యోగాలు చేస్తున్నారట.

కాంట్రాక్టులతర్వాత సుబ్బరామరెడ్డి పాతుకపోయిన మరొకపరిశ్రమ-సినిమా.

మన పారిశ్రామికవేత్తలు-3

ఆయన సహజంగానే కళాప్రియుడు. సాంస్కృతిక వసంతుడు. రవీంద్ర భారతిలో భారీగా జరిగే ప్రతి సాంస్కృతిక కార్యక్రమంవెనుక, ఏదోఒకరకంగా సుబ్బరామరెడ్డి ప్రమేయం వుండితీరుతుంది. ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక సంస్థల ఫెడరేషనుకు ఆయన అధ్యక్షుడు.

అందువల్లనే, కళామయమైన సినిమా లోకం ఆయనను సులభంగా ఆకర్షించింది. సుబ్బరామరెడ్డి దగ్గర ఒక ప్రత్యేకత వుంది; ఏరంగంలో పాదంమోపినా, ఆ రంగమంతటినీ సంక్షుభితం చేసేట్టు, తాను 'స్టార్ అట్రాక్షన్'గా మారేటట్టు చేయడం, చేసుకోవడం ఆయనకలవాటు. సినిమా పరిశ్రమలోనూ అదేజరిగింది.

మొదటగా, హైదరాబాదు నడిమధ్యలో మహేశ్వరి, పరమేశ్వరి థియేటర్లు కట్టారు. దేశంలో ఏటా కొన్నివందల థియేటర్లు కడ్తూనే వుంటారు. కాని ఈ జంట థియేటర్లవలె కట్టినవి ఇప్పటి వరకు లేవు. అందులో ఎలివేటర్ల వంటి ఆధునిక వింతలున్నాయి; అందమైన అలంకరణలున్నాయి; కుషన్ సోఫాల ఖుషీలూ వున్నాయి. స్పానిష్, రోమన్ వాస్తుశిల్పాల సొగసులున్నాయి.

సినిమాహాళ్ళ నిర్మాణంలో తనకెవ్వరూ లేరు సాటి అన్పించుకున్న తర్వాత, చిత్రనిర్మాణంమొదలుపెట్టారు. తొలిచిత్రం 'దిల్‌వాలా' బాక్సాఫీసులు బ్రద్దలుకొట్టింది; వెంటనే పంపిణీ రంగంలోకి దిగారు. ఈరోజు దేశంలోకెల్లా అతిపెద్ద సినిమా పంపిణీ కంపెనీ ఆయనది. ప్రచారంకోసం, పేరుకోసం, మిధునచక్రవర్తితో సహభాగస్వామిగా వున్నారాయన, ఇందులో! ఎప్పటికైనా హిందీ, తెలుగు సినిమారంగంలో సుబ్బరామరెడ్డి తర్వాతే ఎవరైనా అన్న పేరు తెచ్చుకోవాలన్న కోరికున్నట్టుంది, ఆయనకు; అది సాధిస్తారుకూడా.

సుబ్బరామరెడ్డి సాంస్కృతిక ప్రియత్వానికి ఒక చిహ్నంగా, కేంద్ర ప్రభుత్వం ఆయనకు కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యత్వం ఇచ్చింది.

ఇప్పుడిప్పుడే పరిశ్రమల రంగంలో కూడా పాదంపెడుతున్నారు; భవిష్యత్ ప్రణాళికలేంటో ఏవీ తెలియకపోయినా, 'ప్రియదర్శిని సిమెంట్సు' కంపెనీకి ఛైర్మన్ అయ్యారు; 60 కోట్ల పెట్టు

—కొరవ 8 వ పేజీలో

అమ్మో... ఎయిడ్స్!

డా. జె. పి. రెడ్డి

'ఎయిడ్స్' అని పిలువబడుతున్న ఈ రోగం పేరు కొత్తదేమీ కాదు. దీన్ని వివరించి చెప్పాలంటే-అక్వైర్డ్ ఇమ్యూన్ డెఫిషియన్సీ సిండ్రోమ్ (Acquired immnene Deficiancy Syndrome) అంటారు. ఇటీవల కాలంలో ప్రపంచాన్నంతా ఇంతగా కలవరపెట్టిన, తత్తరపెట్టినవ్యాధి మరేదీలేదు.

ఈ వ్యాధికి ప్రాంతీయపరాలు ఏవీ ఏర్పడలేదు. యూరోపు దేశాల్లో మాత్రం దీనికి హార్రర్ డిసీజ్, ఫియర్ డిసీజ్, టెర్రర్ డిసీజ్ వంటి భయంకర 'నిక్‌నేమ్స్' ఉత్పన్నమైనాయి. తొలుత 1981 లో న్యూయార్కులో ఈ వ్యాధిని కనుగొన్నారు, ఆరోగి అటు అంటువాడు, ఇటు మొగాడు. దీనికి గల అంటురోగ లక్షణం, అనివార్య మృత్యు గుణంవల్ల అనాటినుంచి, ఎయిడ్స్ వ్యాధి గురించి అధికంగా రచ్చవడం, అన్ని దేశాల పత్రికలలో అచ్చవడం జరిగింది; భూగోళమంతటా దీనిపై సంచలనంమొదలైంది. అమెరికా ప్రజల్లో అయితే భయమనే ప్రభంజనమే ప్రారంభమైంది. అంతర్జాతీయ ఆరోగ్యసంస్థలకు పెద్దసమస్యగా పరిణమించింది.

81 నుంచి 84 సంవత్సరంలోగా ఒక్క అమెరికాలోనే 1400 కేసులు నమోదైనాయి. 84 నాటికి వారిలో ఈ వ్యాధిబారికి 100 మందిదాకా కాటికి వెళ్ళారు. ఈనాటికి మిగతావారుకూడా విగతజీవులై వుంటారు. వ్యాధికి సంబంధించిన సమస్తవిషయ సేకరణకు, పరిశోధనకు ఇప్పటికే అనేక పాశ్చాత్య దేశాలు, సౌత్ ఆఫ్రికా, ఆస్ట్రేలియా, జపాన్‌వంటి దేశాలు పలుసంస్థలు నెలకొల్పాయి. అమెరికా ప్రభుత్వం, 'సెంటర్ ఫర్ ఎయిడ్స్ డిసీజ్‌కంట్రోల్' సంస్థకు, తమ ప్రజల వత్తిడివల్ల కోట్లాది రూపాలు నిధులు కేటాయించింది. అమెరికాలో తాజాగా అరాతీసిన లెక్కల ప్రకారం ఈ రోగులసంఖ్య 21 వేలకు పెరిగినట్టు తెలింది. ప్రస్తుతానికి ఈ దుస్థితి ఇంత ఉధృతంగా వ్యాపించడమనేది అమెరికాకే పరిమితంగావుంది. ఈ మధ్యనే బ్రిటన్, పశ్చిమ జర్మనీ, బ్రెజిల్, ఫ్రాన్సు దేశాలలో కూడా కొన్ని కేసులు బయటపడ్డాయి. దీంతో యూరప్ దేశాలన్నీ భీతితో బిక్కుబిక్కుమంటున్నాయి.

ఈ ఎయిడ్స్ రాకపోకలకు కారణాలను అనేకులు, అనేకవిధాల భిన్నాభిప్రాయాలను వెలిబుచ్చారు. అట్లాంట లోని సెంట్రల్ ఆఫీసులోని ఒకరకం కోతులలో వుండేదని, ఆవ్యాధికి 'ఆఫ్రికన్ స్వైన్ ఫీవర్' అనే పేరుండేదని, అక్కడి అనాగరిక ప్రజలకు ఆ అపసవ్య కోతులద్వారా సోకిందని, పిమ్మట మెడిటెరేనియన్ దీవుల్లోని ప్రజలను తాకిందని, అటుపై అమెరికాకు ప్రాకిందని ఓ ప్రతిపాదన. "టి. సెల్ లింఫోట్రోఫిక్ వైరస్ III" అనే వైరస్‌సూక్ష్మజీవి ఈ భూతానికి కారణభూతమని, ఆ క్రిమి దేహంలోని రక్షక కవచానికి ఆధారమైన తెల్లకణాలను నిర్వీర్యంజేసి రోగనిరోధకశక్తిని పూర్తిగా కోల్పోయేట్లు చేస్తుందని, ఒక ఫ్రెంచ్ డాక్టర్ గోటెలెట్ అనే శాస్త్రవేత్త "సైటో మెగాలో వైరస్" అనే సూక్ష్మక్రిమి ఈ వ్యాధికి కారణమని అంటారు. ఏదైనా వ్యాధుల్లో దీర్ఘకాలికంగా వాడిన మందులవల్లా, మత్తుమందులవల్లా, ఇంకా ఇతరత్రా కారణాలవల్ల దేహంలోని సహజరక్షక

—కొరవ 8 వ పేజీలో

రుచికి, కమ్మని సువాసనకు

ఎల్లప్పుడూ వాడండి!

ఓరియంటల్ కాఫీపొడి


మెయిన్‌రోడ్డు - నాయుడుపేట

నెల్లూరుజిల్లా

బంపర్ డిస్కౌంట్

ప్రతి కలర్ సెట్ పై రు. 475 తగ్గింపు

ఈ అవకాశం జూన్ 30 తేది వరకే



Dyanora

THE ONLY AUTHORISED DEALER

RAMAKRISHNA ELECTRONICS

TRUNK ROAD · NELLORE

Phone No : 6602

NBKR CAMPUS SCHOOL

(ENGLISH MEDIUM)

VIDYANAGAR-524 413 Nellore Dt. (A. P.)

Applications are invited for the posts of

(A) HEAD MASTER / HEAD MISTRESS

(B) TEACHERS

Qualifications & Experience :

(A) Trained Graduate in Humanities/Sciences with minium of 5 years experience preferably in convent Type Schools.

(B) Trained graduates preferably with experience in play-way method of teaching - learning process. New Graduates having Teacher Training Certificates may also be considered. Candidates with fluency in English will be preferred. Retired Teachers may also apply.

SALARY: Commensurate with qualification and experience.

Application on plain paper giving full details along with the copies of certificates should reach the correspondent of the school on or before 15th July, 1986.

-CORRESPONDENT

జమీన్‌రైతు

ఆరురోజుల పని

అమ్మగారు ఏమిచేస్తున్నారయ్యా అంటే చేసిన తప్పులు దిద్దుకుంటున్నారన్నారట. 'అట్లావుంది ముఖ్యమంత్రి రామారావు గారి ప్రభుత్వం సంగతి. ఆలోచన లేకుండా అర్జంటుగా నిర్ణయం తీసుకోవడం, దాన్ని అప్పటికప్పుడు అమలుజరపడం, అనుభవంమీద అది సరైనదికాదని రుజువుకావడం, దాని సవరింపుకు సంకల్పించడం, దానికి ప్రతిఘటన ఎదురుగావడం.... ఇదీవరస. ఓట్లకోసం వుద్దేశించిన కిలో రెండురూపాయల బియ్యం పథకం మినహాయిస్తే, తక్కిన విధానాలన్నీ ముందు వెనుకడుగులుగానే వుంటున్నవి.

అటువంటివాటిలో వారానికి ఐదురోజుల మార్పు ఒకటి. అది ఆచరణయోగ్యంకాదు, జరిగేదికాదు అని ఎందరు నెత్తినోరు బాదుకొని చెప్పినా తాపట్టిన కుందేలికి మూడేళ్ళు కాబట్టి రామారావుగారు దాన్ని అమలుజరిపితీరారు. ఇప్పుడు పునరాలోచనలో పడ్డారు; మళ్ళీ ఆరురోజులపని ప్రవేశపెట్టాలని 'మినీ తెలుగునాడు' చేత తీర్మానింపచేశారు; ఇప్పుడు వుద్యోగసంఘాలతో చర్చలు జరిపిస్తున్నారు; వాళ్ళు వూహూ అంటున్నారు; ఏమిచేయబోతారో చూడాలి

ఐదురోజుల పని అనేసరికి వాస్తవానికి ఆఫీసులు వారానికి మూడునాలుగురోజులే పూర్తిగా పనిచేస్తున్నాయి, శని ఆదివారాలు సెలవలు కాబట్టి వూరికిపోవాలి, ఆ ప్రయాణసన్నాహానికి శుక్రవారం సరిపోతుంది; తిరిగివచ్చి ఇంటి అవసరాలు తీర్చుకోడానికి సోమవారం సరిపోతుంది. ఇక మధ్యలో మూడురోజులేగదా ఆఫీసుల్లో సిబ్బంది పూర్తిగావుండేది?

వారానికి ఐదురోజుల ఆఫీసులవల్ల ప్రజలు ఎన్ని ఇబ్బందులకు గురియైపోతున్నారో చెప్పలేము; ఎంత వ్యయప్రయాసలకు గురియవుతున్నారో, ఎంత నష్టపోతున్నారోకూడా చెప్పలేము. విలేజి అసిస్టెంటుమొదలు కలెక్టరాఫీసువరకు ప్రతివుద్యోగితో ప్రతిఆఫీసుతో ప్రజలలో ప్రతిఒక్కరికి ఏదోఒకపని వుంటుంది. ప్రస్తుతం వారానికి రెండురోజులు సెలవైనందువల్ల ఎంతోపని భంగమైపోతున్నది, నిల్చిపోతున్నది. నిత్యపాలనావ్యవహారాలటుంచి, అభివృద్ధి కార్యక్రమాలు ముమ్మరంగా జరుగుతున్న ఈ రోజులలో వారానికి రెండురోజుల సెలవనేది అభిలషణీయంకాదు; అసలు ముందు ప్రవేశపెట్టడమే అనాలోచితం.

తిరుగా ఆరురోజుల పద్ధతిని ప్రవేశపెట్టుటకు ఆలోచిస్తున్న రాష్ట్రప్రభుత్వాన్ని అభినందిస్తున్నాము. దాన్ని వెంటనే ప్రవేశపెట్టవలసిందిగా కోరుతున్నాము. పాపం వారానికి రెండురోజుల విశ్రాంతి సుఖం మరిగిన వుద్యోగులకు మళ్లీ ఆరురోజుల పని అంటే కష్టంగానే వుండవచ్చు, కాని వారుకూడా ప్రజలకోసం ఆపద్ధతికి ఆక్షేపణలేకుండా సమ్మతించడం విజ్ఞతగా వుంటుంది.

అన్నిస్కూళ్ళ కాన్వెంట్ల యూనిఫారం వస్త్రములు మిల్లుధరలకే లభించును.

లేటెస్ట్ సూటింగులు షర్టింగులకు

విమల్ సిల్క్ హౌస్

కాపువీధి-నెల్లూరు-1



VIMAL

Raymond's Siyaram's

జమీన్‌రైతు

26-6-1936

వెంకటగిరి న్యూస్

ప్రస్తుత మహారాజాగారికి పట్టాభిషేకమై 14సంవత్సరాలుకావచ్చింది. ఎస్టేటు వ్యవహారాలు మహారాజాగారికి పట్టా, కుమారరాజాగారికి చూపుడు అనుమానం. సెకండు ప్రిన్సుగారికి స్వాధీన అనుమానంలో వున్నాయి. ఎస్టేటులో జరిగే అపవాదాలకు ఎస్టేటు పట్టాదారు అనుభవింపక తప్పుతుందా?

* * *

దశరథమహారాజు బ్రతికి వున్నపుడే శ్రీరాములవారికి పట్టాభిషేకం జరిగినటుల కుమారరాజాగారి పట్టాభిషేక మహోత్సవం మాఘశుద్ధపంచమినాడు జరుగుతుందని నగరి ఆకాశవాణి పలుకు. తర్వాత మహారాజాగారు వానప్రస్థాశ్రమము హాస్టరకహౌసులో స్వీకరిస్తారేమో!

నెల్లూరు ముచ్చట్లు

జిల్లా బోర్డుకు చిరిస్థితవరులాభమా, నష్టమా? యని కుమారరాజాగారికి స్థిమితంకుదరలేదట ఇంకా. స్పెషల్ ఆఫీసరుగారి రిపోర్టు ఇంకా బయటపడకుండడం దీనికోసమేనని.

* * *

నెల్లూరు జిల్లాబోర్డు టపాలు అధ్యక్షుడి వెతుక్కుంటూ ఊటీకిపోయినా.

50 ఏళ్ల క్రితం ఈవారం

ఆయనకు పాపం తీరిక దొరికింది కాదట, చూడడానికి!

తేబూరులో రైటింగు

నెల్లూరు తూర్పున 8 మైళ్ళలో వున్న తేబూరు గ్రామస్థులకు, పున్నూరు గ్రామస్థులకు 19 తేది రైటింగు జరిగినది. ఉభయ పక్షముల వారికి 40 మందికిపైగా గాయములు తగిలినవి. షేకు మీరాసాహెబ్ అనునతను ఆరాత్రి ఇందుకూరుపేట ఆస్పత్రిలో మరణించెను.

37 మంది తేబూరువారును, 14 మంది పున్నూరు వారును అరెస్టు చేయబడిరి. పున్నూరువారు మరి 5 గురు పరారి అయినారు.

హరిజనులు : శాసనసభలు

కాంగ్రెసుకు చేరిన హరిజనులు శాసనసభలకు ఎన్నుకొనబడిన పిమ్మట వారు శాసన సభలో ఇతర పార్టీలవారి సహాయంతో హరిజనుల స్థితి వృద్ధినొందించుటకు ప్రయత్నించవలెనుగాని, కాంగ్రెసువారు శాసనసభలను బహిష్కరించినను హరిజన సభ్యులు శాసనసభలను వదల కూడదు.

తిండిలేక మాడుటకన్న భూమిదున్ని బ్రతుకుడు

విద్యార్థులు గుమాస్తాగిరీలకై ప్రాకులాడక కాయకష్టముజేసి జీవింపవలయును. భోగ వస్తువులకై తాము కోరగూడదు. తీరికవున్నపుడు విద్యార్థులు గ్రామములయందలి తమ సోదరులకు విద్య నేర్పవలయును. గ్రామపరిశ్రమలను వృద్ధిచేయవలెను. నగరములలో మాడుటకంటే, నాగలిబూని భూమిదున్ని క్షేమంగా బ్రతుకవచ్చును.

-సర్దారు వల్లభాయిపటేల్

సన్మానంలో సర్పంచ్ పేర్ల దుర్వినియోగం

కోవూరు సమితి అధ్యక్షుడు శ్రీ కోడూరు శ్రీనివాసులురెడ్డికి సర్పంచ్ అందరూ కలసి సన్మానం చేస్తున్నట్లు అర్థంవచ్చే రీతిలో ఒక ఆహ్వానం వేశారు. ఇది ఎవరుచేసిన పనో మాకు తెలియదు. దీనిలో, నాతోసహా 20 మందికి పైగా సర్పంచ్‌లకు సంబంధంలేదు.

సన్మానం జరిగేది 27 తేది. ఆ రోజుకి శ్రీనివాసులురెడ్డి ఉపాధ్యక్షుడు కాదు; సభలో ముఖ్య అతిథిగా పాల్గొనే శ్రీ ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి జిల్లాపరిషద్ అధ్యక్షుడూకాదు. ఇద్దరికీ పదవులు ఊడిపోయాయి.

జనవాణి

నిజానికి సన్మానమంటూ జరిగితే, సమితి అధ్యక్షుడు శ్రీ ఎల్లసిరి మోహనరావుకు జరగాలి; ఆయన గిరిజనుడనే అలుసుతో, అలక్ష్యంచేసి కేవలం ఉపాధ్యక్షుడికి సన్మానం జరుపుతున్నారు. సిగ్గుచేటైన పనిఇది. ఇటువంటి కార్యక్రమాలకు, సర్పంచ్‌ల పేర్లు దుర్వినియోగం చేయడం ఇంకా అన్యాయం. ఒక గిరిజనుడిని అవమానించడానికి జరుగుతున్న ఈ కార్యక్రమంతో మాకెటువంటి సంబంధంలేదు. ప్రజలను తప్పుదోవ పట్టించడానికి కొందరు పన్నిన సన్నాగాన్ని ఖండిస్తున్నాను.

నార్తురాజుపాలెం

-జరమూరు శ్రీనివాసులురెడ్డి సర్పంచ్.

రోడ్లో ఇసుకతిప్పలు

నెల్లూరు, విజయమహల్‌గేటు దగ్గరలోవున్న నాలుగురోడ్ల కూడలిలో ఇసుక తిప్పలు పెట్టివుంది. ఉత్తరభాగం రోడ్డులో అయితే, సైకిళ్ళు, రిక్షాల రాకపోకలకు కూడా తీవ్ర అసౌకర్యంగావుంది

మునిసిపల్ కమిషనరు, ఇంజనీరు ఒకసారి ఈరోడ్డు పరిస్థితి స్వయంగా గమనించి, ఇసుకమేటలు తొలగించవలసిందిగా కోరుతున్నాను.

-తిప్పరాజు వెంకటచలపతి శర్మ

నెలూరు.

కవికోకిల భవనం స్వాధీనం చేసుకోండి

పెమ్మారెడ్డిపాళెంలోని కవికోకిల స్మారక భవనాన్ని ఆయన బంధువులు పగులగొడ్తున్నారు. కవికోకిల ఈభవనంలో కూర్చునే తెలుగు సాహిత్యంలో చిరకాలం వెలుగొందగల వనకుమారి, ఖలహంగన వంటి రచనలు చేశారు. అరవైఏళ్ళక్రితం రేడియో యంత్రాన్ని స్వయంగా రూపొందించారు. ఎన్నో నాటకాలు రాశారు. ఇంతటి చారిత్రక ప్రాధాన్యతకల్గిన ఈ భవనాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యంచేయడం అన్యాయం. అమూల్యమైన రోమక వాస్తుశిల్ప కళాసంపదతో కూడిన ఈ భవనాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని, ఆ మహాకవి స్మారకమందిరంగా తయారుచేయడం అవసరం.

నెల్లూరు -పి. సి. రెడ్డి.

జమీన్‌రైతు చందా

సంవత్సర చందా	50-00
ఆరునెలలకు	26-00

విడిప్రతి ఒకరూపాయి

ఉచిత కంప్యూటరు శిక్షణ

(EARN WHILE YOU LEARN)

మా ఐ.టి.ఐ.లో చదివే వారికి ఈ సంవత్సరము నుండి వర్తిస్తుంది. దానికి తగిన వసతి మా వర్కుషాపులో కల్పించబడింది. అందరు విద్యార్థులకు కంప్యూటర్ కోర్సు ఉచితం. హాస్టలువసతి కలదు Ameture Radio కోర్సు ఉచితం. చక్కటి క్రమశిక్షణ గురుకుల వాతావరణం. వివరములకు-గవర్నమెంటు ప్రక్కనున్న

శ్రీ భవాని ఐ. టి. ఐ.

(భారత ప్రభుత్వముచే గుర్తింపబడినది)

రంగనాయకులపేట ఫోన్ : (5669, నెల్లూరు-524 001

ఒక్క నిముషం

మీ బిడ్డల చదువు కొరకు

స్కూళ్ళల్లో డొనేషన్లు ఇవ్వలేక బాధపడుచున్నారా ?

ఎలాంటి కాపిటేషన్ ఫీజు డొనేషన్లు లేకుండా

మా కాన్వెంటులో చేర్చుకుంటాము.

LKG మొదలు 9వ తరగతి వరకు

అడ్మిషన్లు జరుగుచున్నవి.

శ్రీ సర్వోదయ కాన్వెంటు

బారకాసు : : నెల్లూరు.

మండలాల ఎన్నికలకు అప్పుడే మంత్రిగారి ప్రచారం?

రెవిన్యూమంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి అప్పుడే మండలాల ఎన్నికల ప్రచారం మొదలుపెట్టారా? అలా, చూడా లేకుండా ఏదో లేదారన్న సామెతగా ఈ ప్రశ్నే ధ్వనించవచ్చుగాని, జిల్లాలో ఆయన పర్యటనలతీరు చూస్తుంటే ఇది నిజమేమో ననిపిస్తూంది.

శ్రీనివాసులురెడ్డిగారు మంత్రిగా ప్రమాణస్వీకారం చేసినప్పటినుంచి హైదరాబాదులోకంటే, నెల్లూరులోనే ఎక్కువగా కాలం గడుపుతున్నారు. ఆటీవలి కాలంలో ఆయన మరీ హైదరాబాదుకు చుట్టపుచూపుగా వెళ్తున్నారు. నెలలో కనీసం పాతికరోజులు ఇక్కడే మకాం; అన్నిరోజులూ క్షణం తీరికలేకుండా తిరుగుడు.

ఆయన తాజాగా మొన్న 20 తేదినుండి; 24 తేది వరకు ఐదు రోజుల పాటు జిల్లా అంతా ప్రదక్షిణం చేశారు. ఈ నాలుగురోజుల్లో ఆయన 35 గ్రామాలు సందర్శించారు; 29 శంకుస్థాపనలు చేశారు; 38 రిబ్బన్లు కత్తిరించారు. ఇక్కీ రేపు మొదటివారంలో జిల్లాకు రానున్నారు. అప్పుడుకూడా ఇంతకు తక్కువేమీ తిరగరు. ఈ అన్ని సభల్లోను మంత్రిగారు తెలుగుదేశం ప్రభుత్వ ఘనకార్యాలన్నింటినీ ఏకరువు పెట్టారు; తెలుగుగంగ సీట్ల తెచ్చానన్నారు. ఏ గ్రామంలో ఎవరేదిఅడిగినా ఉదారంగా 'ఇచ్చేస్తున్నాం పొండి' అని నమ్మబల్కారు; కలెక్టరాది అధికార్లను వెంటబెట్టుకునిపోయి, వారిచేత కూడా హామీల వర్షం కురిపించారు.

ఇవన్నీ యధాలాపంగా, మంత్రిపర్యటనలలో యాదృచ్ఛికంగా జరిగిపోతున్న సంఘటనలని నమ్మాలంటే కష్టంగా వుంది. ఏదోఒక పరమార్థం ఆశించనిదే. దూరాలోచనలేనిదే శ్రీనివాసులురెడ్డి ఈ మిడిమేళపు ఎండలలో చెకతిరుగుడుకు సిద్ధపడుతారని అనుకోలేము. సెక్రెటేరియట్‌లో, ఎయిర్‌కండిషన్డ్ గదిలో ఒక్క గంటకూడా నిలకడగా కూర్చోలేకపోవడానికి 'అనారోగ్యం' కారణమైనప్పుడు, రోజులతరబడి తిరగడానికి 'ఆరోగ్యం' ఎక్కడనుంచి వస్తుంది?

ఆయన పర్యటనల తీరు చూసినా, ప్రసంగాల జోరు గమనించినా మంత్రిగారు అప్పుడే మండలాల ఎన్నికల ప్రచారాన్ని మొదలుపెట్టారన్న సందేహం కల్గుతూంది. ఎంతవరకు నిజమోగాని, ఎన్నికలలోగా జిల్లాలోని ప్రతిగ్రామం సందర్శించాలన్న అభిలాష వెలిబుచ్చారట ఆయన, కొందరు మిత్రులతో!

ప్రతిగ్రామం తిరిగి, రాజకీయ వాతావరణం, తెలుగుదేశం నాయకుల పలుకుబడి గ్రహించి, రేపు టిక్కెట్లకు తనకు గుడ్డిగా తాను సిఫార్సులు చేయాలని; అభ్యర్థికులను గెల్పించి అన్నగారి దగ్గర మెప్పుపొంది, మేకతోలు కప్పించుకోవాలని ఆయన ఉబలాటమట.

జిల్లావార్తలు

20 తుఫాను షెల్టర్లు

జిల్లాకు ప్రభుత్వం కొత్తగా 20 తుఫాను షెల్టర్లు మంజూరు చేసింది. ఒక్కొక్కదానికి 3 లక్షలు ఖర్చవుతుందట. వాటిని ఈ క్రింది గ్రామాలలో కట్టారు-

ఈపూరు, కోరాడి, దాములాయు, కడపత్ర, వేనాడు, ఇరకం, వాటంపేడు, కరికాడు, వెలికాడు, గంగపట్నం, రాముడుపాలెం, మైపాడు (కృష్ణాపురం), కోడూరు తట్టుపాళెం, నల్లగామల, దూర్పుగోగులపల్లె, వెంకటేశుపాళెం, నడింపల్లి, చెన్నాయుపాళెం, కోనేటిపాళెం, బురదగాలి హరిజనవాడ,

వావిళ్ళ హైస్కూలు కోర్కె

కోవూరు తాలూకా వావిళ్ళలో హైస్కూలు ప్రారంభించాలని కమ్యూనిస్టు పార్టీ సభ్యులు, గ్రామస్తులు కోరుతున్నారు. చౌకచర్ల రామతీర్థం మధ్యలోని 8 గ్రామాలకు, 25 వేల జనాభాకు అది అనుకూలంగావుంటుందని, ప్రస్తుతం ఈ గ్రామాలవారంతా 10, 12 మైళ్ళు నడిచి కొడవలూరు, రాజపాళెంస్కూళ్లకు రావలసివస్తున్నదని వీరు చెప్తున్నారు కోరిక మంచిదే- తీర్చేదెవరు?

చిన్నచెరుకూరు అభివృద్ధి

ఇందుకూరుపేట తాలూకా చిన్నచెరుకూరులో ఇటీవల రెండు ఇళ్ళకాలనీలు, కొత్తస్కూలు, వీధులకు ట్యూబ్‌లైట్లు, తారురోడ్డు ఏర్పడ్డాయట. ఒకస్కూలుకు, హాస్టలుకు కొత్త భవనాలు కట్టారట. బొమ్మ సుబ్బారావు అనే యువకుడు ఒకగ్గా అధికారులచుట్టూ తిరిగి ఇవన్నీ సాధించాడని, ఆయన కృషివల్ల తమ గ్రామం బాగా అభివృద్ధిచెందిందని కొందరు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి ఒక్కరైనా ఇటువంటి యువకులుంటే ఎంతబాగుంటుంది?

కావలి దుర్మార్గములు. తొలగింపులో దౌర్జన్యాలు

కావలి ట్రంకురోడ్డుకు రెండువైపులా వుండే అంగళ్ళు, బంకులు, పాకలు పీకి పారేశారు. ఇవన్నీ రోడ్డు దుర్మార్గములట!

—కొరవ 6 వ పేజీలో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంక్, హైదరాబాదు

మరపడవల వేలం ప్రకటన

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంక్, ట్రూపుబజార్, పి. బి. నెం. 142. హైదరాబాదు-500 001. వారు దిగువపేర్కొన్న మరపడవలను సీజుచేసి కృష్ణాపట్నం ఓడరేవు (వయా) ముత్తుకూరు. నెల్లూరుజిల్లా నందు విక్రయానికిగాను వుంచారు. వేలము తేది 1-7-86 న జరుగును. స్థలం; కృష్ణాపట్నం ఓడరేవు.

మరపడవ నంబరు	బాకీదారుని పేరు	ఇంజను వివరములు
కెకెడి 1330	నాయుడు హరనాథ్	రస్టన్ 1980 4 YDAM వాటర్ కూల్డ్ మెరీన్ ఇంజను, 53 9 B H P 1500 R. P. M.
కెకెడి 1344	నాయుల పోతయ్య	కిర్లోస్కర్ 1981 RB 44 M 4 సిలిండరు వాటర్ కూల్డ్ ఇంజను 62.4 BHP 1800 R. P. M.
కెకెడి 1368	సయ్యద్ ఖాదర్ మొహిద్దీన్	కిర్లోస్కర్ 1981 RB 44 M 4 సిలిండర్లు, వాటర్‌కూల్డ్ ఇంజను 62.4BHP 1800 RPM

పైన పేర్కొన్న మరపడవలు "ఎక్కడ ఎట్లా వున్నవి అక్కడ అట్లాగే" ప్రాతిపదిక మీద అమ్మకానికి రెడిగా వున్నవి. 1-7-86 తేదిన వేలము వేయబడును, కావలసినవారు మరపడవలు తనిఖీ చేసుకొనవచ్చును.

వేలములో పాల్గొనబోవు పాటదారులు రు. 1000/- లు (వేయి రూపాయలు మాత్రమే) సెక్యూరిటీ డిపాజిట్ వేలమురోజు ముందుగా చెల్లించవలయును. ఈ బయానా సొమ్ము వేలము పూర్తయిన వెంటనే తిరిగి చెల్లింపబడును. వేలమునందు అధిక మొత్తమునకు పాడినవ్యక్తి పాడిన మొత్తములో ¼ వ వంతు అదే రోజున నగదు రూపమున చెల్లించి పాటను దక్కించుకొనవలెను. మిగిలిన ¾ వ వంతు మొత్తమును వేలము జరిగిన నాటినుండి 15 దినములలోపు బ్యాంక్‌వారికి చెల్లించి మరపడవను స్వాధీనపరచుకొనవలెను. లేనిచో చెల్లించిన లేదా డిపాజిట్ మొత్తము పాటదారుడు కోల్పోవును.

అత్యధిక పాటమొత్తమును నిర్ణయించి ధృవీకరించుటకుగానీ లేక త్రృణీకరించుటకుగానీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టరువారికి సర్వాధికారములుగలవు. ఒకవేళ మేనేజింగ్ డైరెక్టరువారు పాట మొత్తమును ధృవీకరించనియెడల పాటదారుని ¼ వ వంతు మొత్తము తిరిగి చెల్లించబడును. నెగ్గిన పాటదారుడు పూర్తి పాట మొత్తమును చెల్లించిన పిమ్మటనే మరపడవను స్వాధీన పరచుకొనుటకు అర్హుడు.

ఈ అమ్మకం తాలూకు షరతులు ఏ నోటీసు లేకుండా తమ విచక్షణ మేరకు మార్పుచేయుటకు బ్యాంక్ వారికి హక్కుకలదు. ఇతర వివరములకు మా ఆఫీసు పని రోజులలో ఆఫీసు వేళలందు సంప్రదించవచ్చును.

-మేనేజింగ్ డైరెక్టర్.

పినాకినీ తీరం

తనసుగూర్చి తాను

రెవిన్యూమంత్రి

రెవిన్యూమంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి జిల్లాపరిషత్తు సభ్యులకు వీడ్కోలుచెప్తూ అన్నారట- "నేను ఎప్పుడూ 'ఎవ్వరినీ నొప్పించను; కష్ట పెట్టను. నా రాజకీయ జీవితంలోమాత్రం ఎప్పుడూ నేను అన్ని కష్టాలే ఎదుర్కొన్నాను. వేధింపులకు గురియైనాను. ఒకరకంగా ఇప్పటి నమిలి అర్థమవు అదృష్టవంతులు".

ఈమాటలు గతవారమే మీరు చదివి వుంటారు; చదవనివారెవరైనావుంటే వారికోసం పునరుల్లేఖించాను.

శ్రీనివాసులురెడ్డిది ఎప్పుడూ రామస్మరణ అయిపోయింది. వారం వారం వారమైనా ఏదోఒకటి వ్రాయవలసి వస్తున్నది. తప్పడంలేదు; ఆయన నెలకు ముప్పయ్‌రోజులు నెల్లూరులోవుండి తిరుగుతూ ఏదోఒకటి మాట్లాడుతున్నప్పుడు వ్రాయకుండడం ఎట్లా సాధ్యం? రెండువారాలక్రితం పెంచలకోనసంగతి పత్రికలద్వారా తప్ప తనకు అధికార్లు తెలియచేయనేలేదన్నారు. ఈ పరువుమాలిన మాటను విమర్శించకుండడం ఎట్లా? మొన్న ఇందుకూరుపేట రైతులు అధికార్ల దౌష్ట్యాన్నిగూర్చి చెప్పుకోబోతే, కలెక్టరు నామాట వినడు నన్నేం చెయ్యమంటారు అని ఒక్కమాటచెప్పి కారెక్కి తుర్రుమని పోయాడట. తర్వాత వారు కలెక్టరుచేత నానాచీవాట్లుతిని తమ్ము దద్దమ్మలనరి ఇంటిమొహం పట్టారట.

పెంచలకోన విషయంలో అధికార్లు ఆయనకు చెప్పలేదంటే అయ్యో పాపం అని సానుభూతి కలిగింది. పాపం నామమాత్రపు రెవిన్యూమంత్రి అయిపోయ్యాడే అనే భావం కలిగింది. ఇందుకూరుపేట రైతులకుకూడా అదే సమాధానం చెప్పి వరిని శ్రీనివాసులురెడ్డి మాటలమీద అనుమానం కలుగుతున్నది. తొంగకోసుకో దానికి సులభమైన మార్గంగా కలెక్టరు చేయడంటే ఒక్కమాటతోసరిపోతుందిగదా అని రైతులను ఆ విధంగా మొహంకుతిరి పంపివుంటాడనిపిస్తుంది. కలెక్టరు మాట వినడు అనేమాటలో పూర్తి నిజం లేదనిపిస్తుంది. వినకుంటే హైదరాబాదు నుండి చేయించుకున్న సాధ్యాలు లేవా? రెవిన్యూ మంత్రి చెపితే అధికార్లు తృణీకని చెయ్యలేకపోవచ్చు; కాని సాధకబాధకాలు వివరించి తమ నిస్సహాయతను చెప్పకోకుండావుంటారా? ఏమైనా ఇందుకూరుపేటవాళ్ళలో అధిక సంఖ్యాకులు తెలుగుదేశం అభిమానులట; అందువల్లనే శ్రీనివాసులురెడ్డిని ఆశ్రయించారు; ఆయన పనిచేయకపోగా చీవాట్లు పట్టించి చేసి పంపాడు!

ఐక జి. ప. లో శ్రీ నివాసులు రెడ్డి

—కొరవ 10 వ పేజీలో

ముత్తుకూరు గ్రామ పంచాయితీ

టెండరు నోటీసు

ఆర్. ఓ. సి. నం. 72/86 తేది 18-6-86

నెల్లూరుజిల్లా, ముత్తుకూరు మండలము, ముత్తుకూరు గ్రామపంచాయితీకి ఈ దిగువ కనుపరచిన వస్తువులు సరఫరా చేయుటకు సీల్డు టెండర్లు తేది 7-7-86 సోమవారం ఉదయం 11 గంటల వరకు కోరబడుచున్నవి కార్యనిర్వహణాధికారి గారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని టెండర్లు స్వీకరించబడును, అదేరోజు ఉదయం 11-30 గంటలకు హాజరయిన టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరువబడును నిర్ణీత ధరావత్తును రొఖరూపమున చెల్లించి రశీదు పొంది టెండరుతో జతపరచి దాఖలు చేసుకొనవలయును. ఇతర వివరములు పంచాయితీ కార్యాలయము పనిచేయు వేళలలో విచారించి తెలుసుకొనవచ్చును.

వ. నం.	వస్తువుల వివరము	ధరావత్తు
1)	1986-87 సంIIకు స్టేషనరీ సామానులు సప్లయి చేయుట	25-00
2)	1986-87 సంIIకు 40 వా. ట్యూబులు, చౌకులు స్టార్టర్లు స్క్రూక్యాపు బల్బులు, 250 w. ఎం. వి. ల్యాంపు బల్బులు మరియు యితరములు దఫాల వారీగా సప్లయి చేయుట	50-00
3)	40 w. సింగిల్ ట్యూబులైటు ఫిక్చర్లు సప్లయి చేయుట (ట్యూబు, చౌకు, స్టార్టరు, 1/18 రాజరు వైరు 6 మీటర్లు క్లాంపులు 2 జతలు మరియు అవసరమైన సైపు	75-00

షరా: అయిటము నం 2 మరియు 3 లకు బ్రాంప్టను కంపెనీ నుండి గాని లేదా వారి అనుమతి పొందిన ఆథరైజుడు డీలర్లు నుండి గాని టెండర్లు కోరబడినది. టెండరుతోటే ఆథరైజుడు సర్టిఫికేటు జతపరచవలయును.

వ. నం.	వస్తువుల వివరము	ధరావత్తు
4)	1986-87 సంIIకు పబ్లిక్ హెల్తు సామానులు మరియు యితరములు సప్లయి చేయుట	25-00
5)	1986-87 సంIIకు బోరింగు సామానులు దఫాల వారీగా సప్లయి చేయుట	30-00

జి. వెంకట్రావు
కార్యనిర్వహణాధికారి

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

జె. సి బదలీ రద్దు

జాయింట్ కలెక్టరు శ్రీ దయాకార్ బదలీ రద్దయిందట.

స్పెషలు శక్తిం తు కొ వి, కబు మన్నాస్సి అవసరముంటే పొమ్మా నక్క పత్రికలో పునర్నియామకం మ రై న యావిడు

సమితులకు స్పెషలాఫీసర్లు

జిల్లాపరిషత్, పంచాయితీ సమితి అధ్యక్షులకు ఆయువు తీరింది. 26 తేది నుంచి జి. ప. పరిపాలనను కలెక్టరు స్వీకరించారు; సమితులకు స్పెషలాఫీసర్లు నియమితులైనారు. సమితివారీగా స్పెషలాఫీసర్ల వివరాలివి:-

ఆత్మకూరు - తెలుగుగంగ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్; పొదలకూరు-నెల్లూరు ఆర్డీవో; వెంకటాచలం- తెలుగు గంగ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్; ఇందుకూరు పేట-జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్; బుచ్చిరెడ్డిపాలెం జిల్లా ప్లానింగ్ ఆఫీసర్; కోవూరు-కావలి ఆర్డీవో; గూడూరు-గూడూరు సబ్‌కలెక్టర్; కోట-నిత్యావసర వస్తువుల సరఫరా కార్పొరేషన్ జిల్లా మేనేజరు; నాయుడుపేట - నెల్లూరు డి. ఇ. ఓ.; సూళ్ళూరుపేట - నెల్లూరు ఎక్సైజ్ సూపరింటెండెంట్; వెంకటగిరి-జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్; ఉదయగిరి-జిల్లా సహకార శాఖాధికారి; వింజమూరు - జిల్లా ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్; రాపూరు-వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్.

ఫాతిమూకేసు- బెయిలు నిరాకరణ

అనిలాథియేటర్ దగ్గర భర్త బషీర్‌ను ప్రియుడితో కలసి చంపిన వీరభార్య ఫాతిమూబేగం కేసు 4 తేది మేజిస్ట్రేట్ కోర్టులో విచారణ జరుగుతుంది.

ఈలోగా ఆమెకు, ఆమెతోటి నిందితులైన ప్రియులు నాదెండ్ల వెంకటేశ్వర ప్రసాద్, వగ్గు వరప్రసాద్, నిర్మలకు జిల్లాజడ్జి శ్రీ శివసాంబమూర్తి 27 తేది ఉదయం బెయిల్ నిరాకరించారు. ఫాతిమా తరపున న్యాయవాది కృష్ణప్రసాద్, వెంకటేశ్వరప్రసాద్, నిర్మలల పక్షాన శ్రీ అనంతరామయ్య, వగ్గు వరప్రసాద్ పైపు శ్రీ ఎం. శ్రీనివాసులురెడ్డి వాదించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ టి. రామమూర్తి బెయిల్ ఇవ్వరాదని బల్లగుద్ది వాదించారట.

డాక్టర్ జగదీశ్

నెల్లూరు వి ఆర్. కాలేజి ఫిజిక్స్ లెక్చరర్, గాలిమరల పరిశోధనలో అంతర్జాతీయస్థాయి గుర్తింపు, గౌరవం పొందిన డాక్టర్ ఎ. జగదీశ్ ప్రతిభను, ఐక్యరాజ్యసమితికూడా గుర్తించింది. జినీవాలోని ఐక్యరాజ్యసమితి పారిశ్రామికాభివృద్ధి మండలిలో, ప్రత్యామ్నాయ ఇంధన వనరుల సలహాదారుడిగా డాక్టర్ జగదీశ్‌ను నియమించారు. ఇదివరకు ఈ పదవిలో స్వర్గీయ ప్రొఫెసర్ నాయుడమ్మ వుండేవారట.

స్టేట్‌బ్యాంక్ భవనం

నెల్లూరు ఫత్తేఖానపేట స్టేట్‌బ్యాంకు కొత్త భవనంలోకి మారింది. సి ఏ ఎం హైస్కూలు స్థలాల్లో నూతనంగా నిర్మించిన ఈ భవనానికి కలెక్టర్ శ్రీ జన్నత్ హుసేన్ రిబ్బను కత్తిరించారు; బ్రాంచి మేనేజరు శ్రీ సుబ్రహ్మణ్యం స్వాగత వందనాలు చెప్పారు.

మరణం

అల్లూరు స్వస్థానీయుడు, ఆగ్రామంలో రెండవ పట్టభద్రుడు, కస్టమ్స్ సెంట్రల్ ఎక్సైజ్ అధికారిగా దేశంలోని వివిధ ప్రాంతాలలో పనిచేసి రిటైరైన తర్వాత హైదరాబాదులో స్థిరపడిన కొల్లుకుదురు శేషారెడ్డిగారు (72) 17 తేది దివంగతులైనారు. ఆయనకు భార్య, ఒక కుమారుడు వున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా మాజీ ఎం. ఎల్. ఎ. శ్రీ వీరారెడ్డి శేషారెడ్డి సోదరుని కుమారుడట.

శేషారెడ్డి వుపకార జీవి అని, ముక్కు ముఖం తెలియకపోయినా నెల్లూరు వారంటే ఎంతైనా సహాయం చేసేవాడని చెప్తారు. ఆయన నాలుగు దశాబ్దాలుగా 'జమీన్‌రైతు' పాఠకుడు కూడా.

వారి కుటుంబానికి మా సానుభూతి.

నీటిమట్టం

కనిగిరి రిజర్వాయరు	(నీళ్లులేవు)
నర్వేపల్లి	4. 0 అ.
నెల్లూరు చెరువు	10. 5 అ.

నెల్లూరు బజారు

మొలగొలుకులు (9672)	1500-00
,, (9674)	1550-00
2508	1250-00

మొదటిపేజీ కొరవ

పి. డబ్ల్యు. డి. శాఖలో, అధికార్లలో అణువంత మార్పుకూడా రావడంలేదు. అవినీతి యముండనని భీకరాలుపల్కిన ఎన్. టి. ఆర్. హయాంలోనే అవినీతి పరులైన అధికారులకు ఊడిన ఉద్యోగాలు తిరిగి దక్కుతున్నప్పుడు, వారికి ఎవరంటే భయముంటుంది?

అమ్మకమునకు కలదు

నెల్లూరుకు అతిదగ్గర ముత్తుకూరు రోడ్డులో - రోడ్డుకు అనుకొని 300 అంకణముల స్థలం, ఇండ్లు కట్టుటకుగానీ, కోళ్ల ఫారంలకుగానీ, ఉపయోగపడును. కరెంటు, మంచినీరు, ప్రతిఅరగంటకు రవాణా సౌకర్యముకలదు. కావలసినవారు మాతో సంప్రదించండి.

వి. ఆర్. ట్రేడ్‌లింక్స్,
16/448 అత్తితోట అగ్రహారం, నెల్లూరు. ఫోన్: 6830

శ్రద్ధాంజలి



జననం : 1914. మరణం : 17-6-86.

మా అభివృద్ధికి కారకుడు,
ధర్మంతప్పని శ్రమజీవి

కొల్లుకుదురు శేషారెడ్డిగారు

హైదరాబాద్

(సూపరింటెండెంట్ ఆఫ్ కస్టమ్స్ & సెంట్రల్ ఎక్సైజ్ రిటైర్డ్)

17-6-86 తేదీ మంగళవారం పరమపదించారు.
ఆయన ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తున్నాము.

కొల్లుకుదురు కామేశ్వరమ్మ (భార్య)
కొల్లుకుదురు రాజశేఖర రెడ్డి (కుమారుడు)
కొల్లుకుదురు శ్రీ హర్షవర్ధన్, శ్రీకీర్తి ప్రియ-మనుమడు, మనుమరాలు
కొల్లుకుదురు శంకరరెడ్డి- అన్న, కొల్లుకుదురు వెంకారెడ్డి-తమ్ముడు,
కొల్లుకుదురు వీరారెడ్డి (మాజీ ఎం. ఎల్. ఏ) తమ్ముని కుమారుడు
ఆచార్య ఒ. యస్. రెడ్డి, ఉస్మానియా యూనివర్శిటీ, హైదరాబాదు.
పోతిలి గోపాలరెడ్డి, పి. స్వామి, హైదరాబాదు.
తదితర బంధు మిత్రులు.

భక్తిచూపని చదువులిక చాలు.
సాంకేతిక శిక్షణయే మనవారికి మేలు
10వ తరగతి ప్యాస్ అయిన విద్యార్థులందరికీ శుభావకాశం
డ్రాఫ్ట్స్‌మన్ సివిల్, ఫిట్టరు కోర్సులకు
సంబంధించిన వివరములు, ఫీజులు వగైరాలకు మాతో సంప్రదించండి
నెల్లూరుజిల్లాలో స్వంత బిల్డింగు కలిగిన ఏకైక సంస్థ.
శ్రీ సర్వోదయ ఐ. టి. ఐ.
బారకాసు (ఫోన్ : 5669) నెల్లూరు-524 001

ట్రాక్టర్ అమ్మబడును
A. P. N, 7236 – 1954 మోడల్ L. M. V. ట్రాక్టరు
ఫర్గూసన్ ఇంజను బిగించినది అమ్మకమునకు వున్నది వివరములకు:
ఫోన్ నంబరు : *3470* ద్వారా సంప్రదించండి.
J. V. FINANCE CO.,
24/423-A. Shanti Nagar, NELLORE-524 003.

నేరుగా మీ పేరుతోనే
vespa PL 170 స్కూటర్ కొనండి
-: స్కూటర్ల ధర :-
ఇండికేటర్లు లేకుండా రు. 9,862/-
ఇండికేటర్లతో .... రు. 10,359/-
స్కూటర్లు వాయిదాల పద్ధతిలోకూడా యివ్వబడును.

ముందుతరపు సాంకేతిక పరిజ్ఞానం...
నడిపిపరీక్షించండి-నాణ్యతనునుభవించండి.



150 సిసి శక్తి
100 సిసి యొక్క ఇంధన సామర్థ్యం
వెస్పా పియల్ 170
మీకింతటి ఔన్నత్యం అపూర్వం
ఇది
ఏ పి స్కూటర్స్ పియాజియో
సృష్టి

ప్రెస్టీజ్, మెజస్టిక్, హాకిన్స్, ప్రెషరు కుక్కర్లు విజయ మిక్సీలు
వాయిదాల పద్ధతిలో మావద్ద లభించును.
-: అడ్రసు మార్పు :-
దర్గామిట్టనుండి క్రింది అడ్రసుకు మార్చబడినది.
శ్రీ వెంకటరమణ ఏజెన్సీస్
-సేల్స్ & సర్వీస్-
(డా. PSRK మూర్తి & డా. మాలకొండయ్య ఆస్పత్రుల ఎదురుగా)
13/293, తిప్పరాజువారివీధి (ఫోన్: 6757) నెల్లూరు
సేల్స్ అండ్ సర్వీసు
శ్రీ వెంకటరమణ స్టీల్ హౌస్
చిన్నబజారు (ఫోన్ : 6646) నెల్లూరు
ప్రెస్టీజ్, మెజస్టిక్, హాకిన్స్ ప్రెషరు కుక్కర్లు, విజయ మిక్సీలు
వాయిదా పద్ధతిలో లభించును.

జిల్లావార్తలు

(4వ పేజి తరువాయి)

అన్నను కొత్త విశాలంగావుంది. వాహనాలు సాఫీగా పోగలుగుతున్నాయి.

అయితే ఆక్రమణల తొలగింపులో అధికార్లు, పోలీసులు అక్రమంగా వ్యవహరించారని ఆలజడిగావుంది. నోరులేని పేదలక్లే బెదిరారట; రాజకీయ అండదండఉండేవారిజోలికి పోలేదట, దౌర్జన్యపూరితంగా వ్యవహరించారట. అదిగాక, తొలగింపులవల్ల జీవనోపాధి కోల్పోయిన నిరుపేదకులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా జరగలేదు అది మరీ అన్యాయం-కష్టం వారికి నేరేదోట. వసతి చూపండి!

కావలి పాదయాత్రలు

రాజకీయ నాయకులకు తనేమిలేన ట్టుందు. కాంగ్రెసు కావలినినట్టుడు 'పాదయాత్రలు' నిర్వహించడం ఫ్యాషనై పోయింది; కావలిలో ఇప్పుడిదే జరుగుతూంది. జిల్లా తెలుగుదేశం అధ్యక్షుడు డాక్టర్ ఎమ్. ప్రభాకరనాయుడు టౌనులో ప్రతివార్డూ పాదయాత్ర తిరుగుతున్నారు. ప్రజల ఇబ్బందులు, అవసరాలు అడిగి తెలుసుకుంటున్నారు. కోరిన కోరికలన్నీ తీరుస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నారు. సందడిగా, సరదాగా వున్నాయి ఈ పాదయాత్రలు.

గతంలో శ్రీ ఎం. వి. నారాయణ కూడా ఇట్లనే టౌనులో పాదయాత్రలు చేశారు. ప్రజలు ఇప్పుడుచెప్పిన సమస్యలే అప్పుడూ చెప్పారు. ఆయనకూడా ఇప్పటివలెనే పలువాగ్దానాలు చేశారు. అవన్నీ వట్టి వాగ్దానాలుగానే మిగిలి పోయాయి. ఇప్పుడుకూడా అంతకంటే ఎక్కువగా ఏదో జరుగుతుందన్న ఆశ లేదనుకోండి! ప్రజలంటే ఎగతాళి కాకుంటే-నాయకుల కెందుకీ ప్రహసనాలు.

గూడూరుకు 5 కొత్త బస్సులు

గూడూరు నుంచి కొత్తగా ఐదుబస్సులు నడపాలని ఆర్టీసి నిర్ణయించింది. ఉదయం 6 గంటలకు మద్రాసుకు, 6 15 కి విజయవాడకు, 8 గంటలకు కడపకి, 11 కి, రాత్రి 7-15 కి రెండు సార్లు తిరుమలకు, మధ్యాహ్నం 2-40కి హైదరాబాదుకు కొత్తబస్సులు నడుస్తాయి. మొన్న 22 తేది ఆర్. టి. సి. బస్ సర్వీసు ప్రారంభోత్సవ సభలో ఛైర్మన్ శ్రీ ఆరేటి కోటయ్య ఈసంగతి చెప్పారు. రెవిన్యూ మంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి దీనికి రిబ్బను కత్తిరించారు. శ్రీ ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే శ్రీ బల్లి దుర్గాప్రసాద్, రీజనల్ మేనేజర్ శ్రీ మల్లన్న తదితరులు మాట్లాడారు.

ఆత్మకూరు హిందీసభ

హిందీ ప్రచారసభ 20 తేది ఆత్మకూరు బాలికల హైస్కూలులో ప్రచార సభ జరిపింది. శ్రీ పసుపాళ్ళరణం రాఘవయ్య అధ్యక్షత వహించారు. శ్రీమతి గ్రేస్ సుగుణమ్మ అధ్యక్షించారు; శ్రీ అనంతమోహన్, శ్రీ శేషారెడ్డి తదితరులు మాట్లాడారు. శ్రీమతి లలితమ్మ వందనాలు చెప్పారు.

వాసిలి పాలభవనం

ఆత్మకూరు తాలూకా వాసిలిలో పాల ఉత్పత్తిదారుల సహకారసంఘం భవనాన్ని 20 తేది నెల్లూరు మిల్క్ షెడ్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం. డి. హమీద్ అలి ప్రారంభించారు. శ్రీ ముప్పవరపు గోపాలకృష్ణచౌదరి అధ్యక్షించారు. డాక్టర్ ఎం. ప్రభాకరరావు డాక్టర్ ఎస్. ఎం. హుసేన్, శ్రీ ఎం. రహమతుల్లా తదితరులు మాట్లాడారు. శ్రీ మేకా కొండయ్యనాయుడు స్వాగతం, శ్రీ కె. పద్మనాభులు వందనాలు చెప్పారు. ఈ కేంద్రం ప్రారంభించినప్పుడు రోజుకు 20 లీటర్లు సేకరించే వారట; ఇప్పుడు 300 లీటర్లు సరఫరా చేస్తున్నారు.

ఆత్మకూరు సబ్ స్టేషన్

ఆత్మకూరుకు కొత్తగా 132 కిలో వాట్ల శక్తిగల సబ్ స్టేషను సమకూరింది, 20 తేది ఉదయం రెవిన్యూమంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి దీనికి శంకుస్థాపించారు. మొదటనుంచి అక్కడ 33 కి. వా సబ్ స్టేషనే వుండేది; అయితే, ఎమ్మెల్యే డాక్టర్ బి. సుందరరామిరెడ్డి గట్టిగా కృషిచేసి, అప్ గ్రేడ్ చేయించారు. కలెక్టర్ శ్రీ ఐ. ఎన్. హుసేన్, జి. ఎ. టి. శ్రీ ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి, శ్రీ చెరుకూరు కృష్ణమనాయుడు తదితరులు మాట్లాడారు.

పెండ్లిండ్లు

జిల్లాలో సీనియర్ పాలిటీషియన్ శ్రీ పెళ్ళకూరు రామచంద్రారెడ్డి తనయుడు, సుగుణశీలి, స్నేహసింధు ప్రభాకరరెడ్డి; చెన్నారాయుడుపాళెం వాస్తవ్యులు, హైకోర్టులో సీనియర్ న్యాయవాది మోడెం వెంకటరమణారెడ్డి సోదరుడు శేషాద్రిరెడ్డి పుత్రిక కౌసల్య వివాహం 26 తేదిరాత్రి నెల్లూరు టి. టి. డి. లో జరిగింది.

అంతపెద్ద టి టి.డి భవనం,ప్రాంగణం ఒక నక్షత్రమండలంగా వెన్నెలలు వెదజల్లింది. జనంవరే తోపుడు తొక్కిడి!

• • •

న్యాయవాద వృత్తిలో, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పదవిలో గౌరవస్థాయిని పొందిన మితభాషి, సమున్నతవర్తనుడు శ్రీ టి. రామమూర్తి కుమారుడు, గౌహతి ఐ. ఒ. సి. రిఫైనరీలో పవర్ ప్లాంట్ ఇంజనీరుగావున్న రామకృష్ణ బి. టెక్., గ్వాలియర్ రేయన్స్ లో ఛీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీరు శ్రీ ఆర్. సూర్యారావు కుమార్తె మాధవి బి. కాం. వివాహం 25 తేది నెల్లూరు టిటిడిలో జరిగింది.

• • •

నెల్లూరు వెంకటేశ్వరపురం హరిజన విద్యాకుటుంబం శ్రీ పాశెపు రాఘవులు కుమార్తె, కోవూరు స్టేట్ బ్యాంకి ఉద్యోగిని లక్ష్మి బి. ఎస్సి., కురుగొండవాసి, పినాకినీ గ్రామీణబ్యాంకి ఫీల్డ్ ఆఫీసరు జి. ఆనంద్ బి. ఎ., బి. ఎల్. పరిణయం 18 తేది వధువుయింట జరిగింది.

• • •

కోటపోలూరువాసి, రాజర్షి శ్రీ బద్దెపూడి వెంకటనారాయణరెడ్డి మనుమరాలు, శ్రీహరిరెడ్డి కుమార్తె మధు; ఉప్పుకట్ల శ్రీ చెన్నూరు సుందరరామరెడ్డి కుమారుడు విజయభాస్కరరెడ్డి వివాహం 28 తేది సూళ్ళూరుపేటలో జరిగింది.

• • •

గూడూరు మైకా ధనాధిపతి, పట్టణ అభివృద్ధి కార్యాలలో శ్రద్ధాసక్తులు కనపరచే శ్రీ దొడ్ల భాస్కరరెడ్డి కుమార్తె సీత; బుచ్చి- అతి వినాదం ఎరుగని సంపన్నుడు, విగర్వి, సహృదయ మిత్రుడు శ్రీ మేనకూరు శ్రీనివాసులురెడ్డి కుమారుడు రవి వివాహం 13 తేది నెల్లూరు టి టి డి లో జరిగింది.

• • •


వి. ఆర్. కాలేజి తెలుగు రిటైర్డ్ లెక్చరరు. సాహితీ సేవకుడు; విఖ్యాతుడు నిత్యనూతనోత్సాహి శ్రీ గోనుగొండ వెంకటసుబ్బయ్య పుత్రుడు సాంబయ్య ఎం. కాం., బి. ఎల్., గుంటూరు శ్రీ కృష్ణావఝల చంద్రశేఖర శాస్త్రి పుత్రిక రాజ్యలక్ష్మి ఎం. ఎస్సి. కళ్యాణం 18 తేది గుంటూరులో జరిగింది.

వెంకటసుబ్బయ్యగారు తెంపుగా 19 తేది నెల్లూరులో కమ్మని ఉపాహార విందు చేశారు! ★

National నిప్పో స్పెషల్



నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరికొత్తగా 'టాప్ సీల్' తో నాణ్యతకి సంబంధించిన ISI చిహ్నంతో వస్తుంది. టాప్ సీల్ వున్న మొట్టమొదటి పేపర్ క్లాడ్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధిచెందిన నేషనల్ కంపెనీ (జపాన్) సాంకేతిక విధానంతో ఇది తయారుచేయబడింది. అత్యుత్తమంగా పనిచేస్తుంది. దీర్ఘకాలం మన్నుతుంది. టార్చిలైట్లకి మరియు ట్రాన్సిస్టర్లకి అనువైన బ్యాటరీ నిప్పో స్పెషల్.



National నిప్పో స్పెషల్

ప్రపంచ ప్రసిద్ధిచెందిన జపాన్‌లోని నేషనల్ కంపెనీ సాంకేతిక విధానంతో తయారుచేయబడింది.

ఇరవైఏడేళ్ల సుదీర్ఘ కాలంలో సమితులు...

పంచాయితీరాజ్యాలేకాని, ప్రజారాజ్యాలు కాలేకపోయ్యాయి!

గ్రామం ప్రజాస్వామికి, రాజకీయమైన ఒడిదుడుకులకు, మహా పోరాటాలకు, అనధికార - అధికార ఘర్షణలకు.... అన్ని విధాల ఆటుపోటులకు గత ఇరవై ఏడేళ్ళుగా తట్టుకొని అభివృద్ధికి సంబంధించి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారి మాటల్లో (3-7-64) గ్రామాల్లో నిశ్శబ్ద విప్లవాన్ని తెచ్చిన పంచాయతీ సమితులను తెలుగుదేశం ప్రభుత్వం, దాని అధినేత శ్రీ ఎన్. టి. రామారావు సమాధికట్టారు; నిన్నటి (26 తేది) నుండి అవి ప్రత్యేకాధికార్ల పాలనలోకి వచ్చాయి.

పంచాయతీరాజ్య మూడంచెలవ్యవస్థ ఒకవ్యక్తి ఆలోచనతో ఆవిర్భవించింది కాదు; గుజరాత్ ముఖ్యమంత్రిగా వుండిన స్వర్గీయ బల్వంతరాయ్‌మెహతా అధ్యక్షతన ఒక కమిటీ నియమింపబడి, వారు దేశమంతా పర్యటించి, అనుభవజ్ఞుల వద్ద అభిప్రాయాల సేకరించి తయారు చేసిన రిపోర్టుమీద సమగ్రమైన చర్చలు జరిపి, మార్పులుచేసి అమలుజరపడం జరిగింది. ఆ దశలో లొసుగులేవైనా ఎదురైతే ఆ వ్యవస్థ సమర్థవంతంగా పని చేయడానికి, ప్రజలకు అత్యంత సన్నిహితం కావడానికి, గ్రామాభివృద్ధిని శీఘ్రతరం చేయడానికి ఎప్పటికప్పుడు సవరణలు, మార్పులు జరుగుతూనేవున్నాయి. అయితే మూలసూత్రాలలో మాత్రం మార్పు అవసరమని ఎవ్వరూ సూచించలేదు; ఆ పనికి ఎవ్వరూ పూనుకోలేదు. ఇది ఎందుకు చెప్పవలసి వస్తున్నదంటే, ఇది దేశంయావత్తూ ఆమోదించి, ఆచరణలో విజయవంతమై గ్రామాల రూపురేఖలనే మార్చిన వ్యవస్థ అని; ఒక్క వ్యక్తో లేక ఒక్కపార్టీయో రూపొందించిన, అధికారబలంతో అమలు జరిపిన వ్యవస్థ కాదని నొక్కిచెప్పడానికే ఇంతగా వివరించవలసి వచ్చింది. అంతే కాదు ప్రస్తుత పంచాయతీరాజ్య వ్యవస్థ దేశమంతటా ఒకేవిధంగా అమలుజరుగుతున్నదనేదికూడా ఈ సందర్భంలో గమనించదగి వుంటుంది.

ఊరంతటిది ఒకదారి అయితే వులిపి పిట్టది ఇంకొకదారి అన్నట్టు ముఖ్యమంత్రి రామారావుగారు అందరూ పోతున్న మార్గాన పోదలచుకోలేదు; ఏదో ప్రత్యేకత చూపించాలని, అన్నిరంగాలలో అస్తవ్యస్త పరిస్థితులను సృష్టిస్తున్నట్లే, ఇందులోకూడా ఏదో గందరగోళం చేయదలచాడు. పంచాయతీ రాజ్యంలో ఇప్పటివలెనే మూడంచెలుగా వుంటాయి- పంచాయితీలు, జిల్లా పరిషత్తులు కాకుండా సమితులబదులు మండలాలను ప్రవేశపెట్టాలనేది ఆయన వుద్దేశ్యం. ప్రస్తుతమున్న సమితులు ప్రజలకు చాలదూరంగా వున్నాయంట; అందువల్ల వాటిని తీసుకపోయి ప్రజల వాకిట్లో నిలబెట్టి, ఎప్పుడూ వారితోనే వుండేట్టు చేస్తారట; అందుకట మండలాలు! సమితుల ఏర్పాటుసమయంలో కూడా అప్పటి ప్రభుత్వం ఇదే మాట చెప్పింది; ఇప్పుడు రామారావుగారు ఏర్పాటుచేసే మండలాల కేంద్రాలకంటే అప్పటి సమితి కేంద్రాలు ప్రజలకు దూరంగా వుండినాయా?

అదేమీలేదు- మండలాల ద్వారా రాష్ట్రంలో తన అధికారాన్ని సుస్థిరం చేసుకోవాలనేది రామారావు సంకల్పం. రామారావుతో ముడిపడినపార్టీ తెలుగుదేశం. మనుషులు శాశ్వతంకాదు; అది ఎప్పుడైనాకావచ్చు రామారావు కన్ను మూసినపుడు అదీ కన్నుమూస్తుంది, ఇది చేదునిజం! పూర్వం కాంగ్రెస్‌మీదాకూడా ఇటువంటి అపవాదే వుండేది. కాంగ్రెస్ అధికారానికి పంచాయతీరాజ్య సంస్థలు పునాదులని, ఆ పార్టీ తన అధికారాన్ని శాశ్వతం చేసుకోడానికే పంచాయతీరాజ్య వ్యవస్థను చేపట్టిందని ప్రతిపక్షాలవారు విమర్శించేవారు. కేంద్రంలో కాంగ్రెస్ ఓడిపోయినప్పుడు దేశంలోని పంచాయతీ రాజ్య సంస్థలలో అత్యధికభాగం కాంగ్రెస్ చేతిలోలేవా? ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం అధికారానికి వచ్చినపుడు పంచాయితీలు మొదలు జిల్లాపరిషత్తు వరకు అన్నీ కాంగ్రెస్ అధీనంలోలేవా? అయినా అప్పుడు కేంద్రంలోగాని, మొన్న ఆంధ్రలోగాని కాంగ్రెస్ అధికారంలోకి రాకుండాపోలేదా? ఎవరైనా, ఏపార్టీ అయినా ఇటువంటి ఎత్తుగడలతో అధికారంలో శాశ్వతంగా తిష్టవేసుకొని వుందామనుకుంటే అది భ్రమేఅవుతుంది. మండలాలు రేపు తన అధికారానికి రక్షణకాగలవని రామారావు భావిస్తుంటే అతన్ని చరిత్ర తెలియని మనిషి అనుకోవాలి!

చేసివుండవలసింది మండలాల ఏర్పాటుకాదు; పంచాయతీరాజ్ వ్యవస్థలో రామారావుగారు అభ్యుదయకర మార్పులు చేయదలచుకుంటే నేడు వాటిలోవున్న అధికార్ల ఆధిపత్యాన్ని తగ్గించి, నిజమైన అధికారం ప్రజా ప్రతినిధులకు దఖలు అయ్యేటట్టు చర్యలు తీసుకొనివుండాలి. ప్రతి సమితి ఆఫీసు సమితి అధ్యక్షుడు- బి. డి. ఒ. ల మధ్య ఒక రణరంగం; బి. డి. ఒ. అడ్డం తిరిగితే అధ్యక్షుడు దేబిమొహం వేసుకొని కూర్చోవలసిందే. జిల్లాపరిషత్తులో నిజమైన అధికారం పూర్వం సెక్రెటరీలది, ఇప్పుడు డి డి ఓ లది. వారు బిరితెగిస్తే ఛేర్మెన్లు బెబ్బెలాడవలసిందే! స్టాండింగు కమిటీలకు అధ్యక్షత వహించే అత్యల్పమైన అధికారంకూడా జి. ప. ఛేర్మెన్లకు లేదు; ఆ మాత్రానికి ఆ పదవు లెందుకు? ఈ విధమైన అధికార అనధికార పరస్పర విరుద్ధశక్తులగుంజులాటతో సంఘర్షణలతో ఈ సంస్థలు గబ్బుపట్టిపోతున్నాయి. ఈ ఇరవై ఏడేళ్ళుగా పంచాయతీరాజ్ సంస్థలు ఈ రుగ్మతతోనే మూలుగుతున్నాయి, ప్రభుత్వాలకు అనధికార్లమీద విశ్వాసంలేదు; అధికార్లమీదనే నమ్మకం! పదవి ఒకరిది, అధికారం ఇంకొకరిది అయినందువల్ల ఇవి పేరుకు పంచాయతీ రాజ్యాలేగాని ప్రజారాజ్యాలు మాత్రం కాలేకపోయాయి. రామారావుగారికి ఈ సంస్థలను నిజంగా ప్రజలకు సన్నిహితందేసే వుద్దేశ్యం వుంటే, మండలాలు ఏర్పాటుచేసేబదులు, పంచాయతీరాజ్యాల్లో నిజమైన అధికారం ప్రజలకే ఇవ్వాననిపించుకొని వుండాలి!

పంచాయతీరాజ్ వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పు ఏదైనా తీసుకవస్తే అది శ్రీ అంజయ్య ఒక్కడే తీసుకరాగలిగాడు. సమితి అధ్యక్షతను ప్రత్యక్ష

—కొరవ 10వ పేజీలో

వచ్చేవారం

నెల్లూరు జిల్లాలో 1959 మొదలు 1981 వరకు ఎన్నికలు-సమితి రాజులు, రాజకీయాలు జి. ప. మార్పులు

ట్రేడ్ మార్క్
NIRMALA NUT POWDER MANUFACTURING CO.
నిర్మల
రిజిస్టర్డ్ నెం.245550
సెలెక్ట్ చేయబడిన వక్కలతో క్రొత్తగా తయారు చేయబడిన నిర్మల 10 పైసలు వక్కపొడి

ఉద్యోగ ప్రకటన

వ్యవసాయ మార్కెట్ కమిటి, కావలి.

ఈ కార్యాలయమునందు ఒక అటెండరు ఉద్యోగము ఖాళీ ఏర్పడి యున్నది. సదరు ఉద్యోగము కేటాయించిన తరగతుల (గ్రూప్ 'A') కు రిజర్వు చేయబడియున్నది. కావున తరగతికి చెందిన అభ్యర్థుల నుండి తేది 31-7-1986 లోగా దరఖాస్తులు కోరబడుచున్నవి.

అభ్యర్థులు (1) 8వ తరగతి ఉత్తీర్ణులై వుండవలయును. (2) అభ్యర్థులు 1-7-86 నాటికి 35 సం॥ లకు మించి వుండరాదు. (3) నెల్లూరు జిల్లా ఎంప్లాయిమెంటు ఎక్ఛేంజి యందు రిజిష్టరు చేసికొని యుండవలెను. (4) సైకిలు త్రొక్కుట వచ్చియుండవలెను.

కావున పై తెల్పిన తేదిలోగా పూర్తి వివరములతో దరఖాస్తులు ఈ క్రింది అడ్రసునకు చేర్చవలసినదిగా కోరడమైనది.

తేది 21-6-1986

జి. సుబ్బానాయుడు
అధ్యక్షులు
వ్యవసాయ మార్కెట్ కమిటి కావలి

గూడూరు సబార్డినేటు జడ్జివారి కోర్టులో

E P 40/85 O S 16/80

శ్రీ రామా కమర్షియల్ ఫైనాన్సు కార్పొరేషను సూళ్ళూరుపేట రెప్రజెంటెడ్ బై యిట్సు మేనేజింగ్ పార్టనరు వి. రాజగోపాలు —డిక్రీహోల్డరు

మారంరెడ్డి మునుస్వామిరెడ్డి —జడ్జిమెంటుడెటరు

వేలం ప్రకటన

ఈ నెంబరున డి.హో. డిక్రి బాకీమొత్తం వసూలు రాబట్టుకొనుటకుగాను ఈ దిగువ వివరించబడిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని 14-7-86 తేది పగలు 10 గం॥ నుండి సా॥ 5-30 గం॥ లోగా కోర్టువారి ఎదుట బహిరంగముగా వేలం జరుపబడునని యిందుమూలముగా తెలియపరచడమైనది.

— షెడ్యూలు —

నెల్లూరు రిజిస్ట్రేషను డిస్ట్రిక్టు యిలాకా సూళ్ళూరుపేట సబ్‌రిజిస్ట్రేషను కాదలూరు గ్రామంలో జె.డి.ఆర్.కు హక్కు స్వాధీనానుభవములో వుండు భూముల వివరం :

వ. నం.	పట్టా నం	సర్వే నం.	విస్తీర్ణం	భూముల వివరం	డి.హో. కిమ్మత్తు	అమీనా కిమ్మత్తు
1)	230	159	2-93	Wet	2430/-	5860/-
2)	230	169/2	3-04	,,	3020/-	6080/-
3)	,,	170/2	4-81	,,	4200/-	8420/-
4)	,,	171/2	1-89	,,	1550/-	3780/-
5)	,,	172/3	0-92	Dry	900/-	1380/-
6)	2	173/7	0-87	,,	870/-	1370/-
7)	366	172/7	0-05	,,	50/-	75/-


N.B : 1) Item No. 6 Ac. 0.87 cents was alredy sold.

2) Items 1 to 5 are mortgaged to L. M. B. Nayudupet for a sum of Rs.12.400/ on.30-1-78

Proclaim & sell on 14-7-86
further Hearing21-7-86

Y. RAMARAO, LLB.
Advocate, Gudur.





ONIDA
Neighbours' envy. Owners' pride.

J. V. C. JAPAN

ఆథరైజుడు డీలర్స్
సేల్స్ అండ్ సర్వీసు

శ్రీదేవి ఏజెన్సీస్
కె. రాయాజీవీధి - నెల్లూరు
ఫోన్ : 5994

మీ సర్టిఫికేట్లు, డాక్యుమెంట్లు మా ప్రింటింగు, పత్రికాలకు మీరు ఇచ్చినవెంటనే మా
ఆటో జెరాక్స్ నందు
నిమిషానికి 20 కాపీలు తీసి ఇవ్వబడును.

ఆటో జెరాక్స్
రాధాకృష్ణ యెదురు ఎదురు నెల్లూరు
గ్రామ్స్ : జెరాక్స్ ఫోన్: 3649

ఇల్లు అమ్మబడును

నెల్లూరు రంగనాయకులపేట మున్సిపల్ హైస్కూలు సమీపమున డోర్ నం. 8/157 గల సుమారు 25 అంకణముల స్థలంలో గల మిద్దె ఇల్లు అమ్మబడును వివరములకు అదే ఇంట్లో తెలి-

సి. వి. రాఘవన్

ఎం. 18 ఎ, గంగా కాలని
Ist. అవెన్యూ. అశోక్ నగర్,
మద్రాసు 600 083

ఇండ్ల ప్లాట్లు అమ్మబడును

వా గారు మండలం, వాకాడు గ్రామంలో జరమరపేట సమీపములో (శివాలయం దగ్గర) సువర్ణముఖినది కట్ట ప్రక్కన ఇండ్లప్లాట్లకు ఉపయోగపడు సుమారు 1300 అంకణముల స్థలం అమ్మబడును.

వివరములకు సంప్రదించండి ;
కలికి సుబ్బరామిరెడ్డి
P A A for కె. రామసుబ్బమ్మ
నరసింగరావుపేట
గూడూరు-524 102
నెల్లూరుజిల్లా ఫోన్ నం. 467

ఏలూరు జిల్లా కోర్టులో

ఓ. పి. నెం. 66/86

వన్నెంశెట్టి నంతపద్మనాభం - పిటిషనరు
గ్రంధి వెంకట రామమోహనరావు వగైరా —రెస్పాండెంట్లు,

—పిటిషనరు తరపు నడ్డికేషన్—

వన్నెంశెట్టి శేషు విష్ణువర్ధన్ మైనరు అయినందున సదరుమైనరుకుగార్డియన్‌గా వ్యవహరించుచున్న గ్రంధి వెంకటరామ మోహనరావుగారిని మైనరు గార్డియన్‌గా చేర్పించమని పిటిషను పెట్టినందున సదరు పిటిషనులో ఎవరికయినా అక్షేపణలు వున్నయెడల తే 1-7-86 దీ పగలు 10-10 గంటలకు పై కోర్టువారి ఎదుట హాజరుఅయి అక్షేపణలు తెలియ పర్చుకొనగలరు.

-వారణాశి సీతారామదీక్షితులు
పిటిషనరు తరపు అడ్వకేటు

ప్రొద్దుటూరు సబ్‌జడ్జి కోర్టులో

S. C. No. 26/1986

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెప్రజెంటెడ్ బై యిట్స్ బ్రాంచి మేనేజరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అగ్రికల్చరల్ డెవలప్‌మెంటు బ్రాంచి ప్రొద్దుటూరు —వాది

నెల్లూరు దావీదు —ప్రతివాది

ఈ నెంబరులోని వాది బ్యాంకివారికి ప్రతివాది అయిన నీవు చెల్లించవలసిన రు, 1337-00 లకు దావా దాఖలు చేసియుంటున్నారు. సదరు దావాలో ప్రతివాది అయిన నీవు హాజరగుటకు గాను తే24-7-86 కి వాయిదా వుంటున్నది, కనుక సదరు 24-7-86 తేది పగలు 10-30 గంటలకు పై కోర్టువారి ఎదుట హాజరై ప్రతివాది అయిన నీకు ఏదైనా అక్షేపణ ఉన్నయెడల తెల్పుకో వలసినది లేనంతట ఎక్సుపార్టీగా తీర్మానించబడును. వాయిదా తేది 24-7-86

—మం. ఉదయకుమార్
వాది అడ్వకేటు

నెల్లూరుజిల్లాలో
మీకు ఒరిజినల్ మరియు నమ్మకమైన
GOOD YEAR
బెల్టులు మరియు V. BELT
లకు సంప్రదించండి!
ఆథరైజ్డ్ డీలర్,
సాధు నారాయణరావు & కో.
సంతపేట - నెల్లూరు-1.
ఫోన్: 3929

కుమార్ ప్రింటర్
నెల్లూరు-4. వేదాయపాళెం అస్థాపికు దూర్పు మీకు కావలసిన సినిమా టికెట్లు, బాండ్ టికెట్లు, సినిమాకు సంబంధించిన అడ్వర్టైజ్‌మెంట్లు, ప్రమోటీసులు సకాలంలో తీసి ఇవ్వబడును.

బలాది లేహ్యం
బలానికి ఆరోగ్యానికి అద్భుతమైనది బలహీనత, గుండెదడ, ఆయాసము బ్లడ్ ప్రెషరును తగ్గించి శీఘ్రశక్తి, రక్తవృద్ధి, ధాతుపుష్టి బలమును కలిగించును. 200 గ్రా॥ సీసా రు. 20 లు. మావద్ద ఆయుర్వేద ఔషధములు లభించును. అన్ని మందులషాపులలో దొరకును.
జనార్దన ఆయుర్వేద ఫార్మసీ
4/607 ఇస్మాయిల్‌సాహెబ్ పేట, నెల్లూరు

శివారెడ్డి పద్యాలు

ఉపాధ్యాయ శిక్షణ పాఠశాలు

కొత్తరకము చదువు కెల్లగొత్త ట్రైనింగు
పాఠశాల్లు, ఎగువ పాలకులకు
నట్టులూజ కోట్ల నష్టమ్ము యూపర్క
బాలఫాలకు బంతగుదిర!

మంచిలెంతలందు మాష్టరరప్పించి
అర్థరిమ్మయిచి, అపటికపుడు
ఏదొ యేదొజెప్పి ఏమార్చి తలనొప్పి
బుర్రకెక్కుతుంద గొర్రె వాటు!

కావలంటె బుర్రకథలు నేర్పించండి
బొమ్మలాట వీధిలాగొతము
అంటకంటిలెన్న, ఆదాయముంటుంది
ముందు ముందు జనము మూగుతారు.

గోనుకొండ

గోనుకొండమాష్టు కొడుకు కళ్యాణమ్ము
విందుకేవురాల ఎందుకంట?
విప్రసామ్ముకంటె విషము మేలంటుంది
బమెరపోతరాయ భాగవతము!

పెంచలుకోన

పెంచలుకోన సుహాత్మ్యము
సంచలనము గుండెదుల్లు నగముప్రాద్దుకా
డెంచెతనో తనభక్తుల
ముందేకారట్టె అగ్గిముద్దించాడూ!

ప్రాణాలతో జీవించెదు
మానవునకు లేదు జాలి మమకారము పా
హానాలకు యేడుంటది
లేనిపోలి భ్రమలు, ఎందుగీ

వృధాశ్రమలూ.

పారిశ్రామిక వేత్తలు

(2 వ పేజీ కొరవ)

బడితో పెడుతున్న పరిశ్రమ ఇది.

సుబ్బరామరెడ్డి రెండుచేతులా ఆర్జించడమే కాదు. చేతికి ఎముకలేనట్టు వదాన్యతనుకూడా ప్రదర్శిస్తాడు. విశాఖపట్నంలో శంకరమఠం నిర్మాణానికి ఆయన 10 లక్షలు విరాళమిచ్చాడు; తిరుపతిలో లక్షలు ఖర్చుపెట్టి అధ్యాధునిక గెస్టుహౌస్ కట్టాడు; విశాఖలోనే ఒక కమ్యూనిటీహాలు నిర్మించాడు; అక్కడేన్నా, రామకృష్ణ ఆస్పత్రిలో ఒక విభాగం కట్టించి ఇచ్చాడు. సుబ్బరామరెడ్డి కళాక్షేత్రం పేరుతో మరొక పెద్ద ప్రయత్నం చేస్తున్నారు.

నెల్లూరుకు ఆయనెవ్వరూ చిల్లిగవ్వ ఇవ్వలేదు. మెడికల్ కాలేజీవంటి మేలైన పథకంతో ఎవరైనా ముందుకువస్తే, ఎవరూ ఊహించనంత పెద్దమొత్తం ఇస్తానంటున్నారు.

విశాఖపట్నంలో ఒక ఆధునిక సినిమా స్టూడియో నిర్మించాలనే ఆలోచన వుందట.

సుబ్బరామరెడ్డి అగర్భ శ్రీమంతుడేమీ కాదు; కానీ ఈరోజు రాష్ట్రంలో వ్రేళ్ళమీద లెక్కించదగిన అతికొద్దిమంది భాగ్యవంతులలో ఆయనొకడు. ఈ అభివృద్ధి ఆయనకు అయాచితంగా జరగలేదు; ఏదో లాటరీతగిలి లక్షలకు అధిపతి కాలేదు. ఆయన మాటల్లో చెప్పాలంటే 'సంవత్సరాల తరబడి అంకిత భావంతో, అపరిమితమైన ఏకాగ్రతతో, దృఢదీక్షతో పరిశ్రమించి' సాధించాడాయన. 'దైవశక్తే తనను ఈ దశకు తెచ్చిందని చెప్తారుకానీ, దేవుడుకంటే స్వయంకృషే ఆయననింత భాగ్యశాలిని చేసిందనడం వాస్తవం.

సుబ్బరామరెడ్డికి పిల్లలిద్దరే. సందీప్ కుమార్‌రెడ్డి అమెరికాలో ఇంజనీరింగ్ చదువుతున్నారు; 'అపర్ణ' హైదరాబాద్‌లో ఇంటర్మీడియెట్ అభ్యసిస్తోంది.

ఆయనకు ప్రచార వ్యామోహం, కళా ప్రియత్వం పుష్కలంగా వున్నాయికాని, రాజకీయ ఆకలిపై వున్నట్టులేదు. రాష్ట్ర రాజకీయాలలో సుబ్బరామిరెడ్డి తెలియని రాజకీయవాదిలేరు; రాజకీయ నాయకులను అంత దగ్గరగా చూసినందువల్లనే ఆయనకు రాజకీయాలంటే విరక్తి కల్గిందేమో! ★

ఆదిదంపతులు

(9వ పేజీ కొరవ)

ఉదాత్తమైన, విలక్షణమైన కథతో పాటు 'లేడీస్ సెంటిమెంట్' వున్నందున మహిళలను ఎక్కువగా ఆకట్టుకొంటుంది. భార్యాభర్తలమధ్య అనుబంధం, ప్రేమ, అనురాగం ఒకరినొకరు అర్థంచేసుకొని ఒకరికోసం మరొకరు త్యాగంచేయడం చాలగొప్పగా చిత్రీకరించాడు దర్శకుడు. సంసారాన్ని నడిపేందుకు ఒకరికి తెలియకుండా మరొకరు కూలిపనిచేస్తూ కల్సుకునేసన్నివేశం చాలచక్కగావుంది. ఒకరిఅకలి మరొకరు తీర్చేందుకు ఇద్దరూ అన్నం సంపాదించి కల్సుకునే ఘట్టం అద్భుతం. పార్వతికి మందులు కొనేందుకు శంకరరావు తన చెప్పులు, కళ్ళద్దాలు అమ్మే సన్నివేశం మన హృదయాలను కదిలిస్తుంది. 'కాటిసీను' లో హరిశ్చంద్రుని పాత్ర, ఆ దంపతుల మరణాన్ని చిత్రీకరించినతీరు ప్రేక్షకుడ్ని కంటనీరు పెట్టిస్తుంది.

నాగేశ్వరరావు శంకర్రావుగా ప్రతి సన్నివేశంలో జీవించాడంటే అత్యుక్తి కాదు. పార్వతిగా జయసుధ ఆయనకు ఏమాత్రం తగ్గకుండా నటించింది. అది దంపతులు పేర్లే వారికి పెట్టడంకూడా విశేషం. మోహన్‌గా చంద్రమోహన్, సాగర్‌గా నరేష్‌ల నటన మెచ్చుకోతగినది. కడుపుబ్బేలా నవ్వించే హాస్యం వుంది చిత్రంలో. దాసరి నారాయణరావు మాటలు సున్నితంగా, పదునుగా వున్నాయి. సత్యం సంగీతం వీనుల విందుచేస్తుంది. చిత్రానికి హరిశ్చంద్ర లోని కాటిసీను ప్రత్యేకాకర్షణ. నాగేశ్వరరావు నటన కాటిసీనులో అద్వితీయం.

సినిమా

(9 వ పేజీ కొరవ)

తోకతొక్కిన త్రాచులా అయిపోయాడు. వికాస్‌పాండేపై ఎన్నోదాడులు జరుగుతాయి. ఇంతలో రాజకీయరంగంలో అనూహ్యమైన మలుపులు ఏర్పడుతాయి. కశ్యప రాజకీయ ఎత్తుగడలకు చలించని జలించని వికాస్‌పాండే తన ధర్మానికి కట్టుబడేవుంటాడు, ఆ పత్రిక నుంచి బయటకు వచ్చేస్తాడుకూడాను. ఫ్రీలాన్సర్ అవుతాడు.

దేశప్రగతికి పత్రికలు ఏవిధంగా తోడ్పడగలవో తెలియజేసే ఈ చిత్రాన్ని అనగ్రదొక్కడానికి ఎందరో కుట్రలు పన్నారు. అసత్యం మూలధనంగా లాయర్లు వృత్తిసాగిస్తున్నట్లు ఈచిత్రంలో లాయర్లను కించపరిచే విధంగావుంది గనుక నిషేధించాలంటూ, ఎ. కె. చతుర్వేది అనే లాయరు ఢిల్లీ సెషన్స్ కోర్టులో పిటిషన్ దాఖలుచేశాడు. వి. కె. జైన్ అనే న్యాయమూర్తి విచారణజరిపి, ఈ చిత్రాన్ని నిషేధించాలంటూ ఉత్తర్వు జారీచేశాడు. దానిని ఎదిరిస్తూ, సీనియర్ అ. కె. సి. ఠాకూర్ అప్పీలు చేశాడు, నిర్మాత సరోజ్ ఈ చిత్రాన్ని చూశాక సందర్భంలో అభ్యంతరకరమైనవి అంగీకరించి తీసివేస్తూ నిషేధాజ్ఞను తొలగించారు. త్వరలో విడుదలయ్యే ఈ చిత్రం ప్రాంతీయులనేకాక అందరినీ ఆకర్షించగలదు.

ఎయిడ్స్

(3 వ పేజీ కొరవ)

యంత్రాంగం ఇస్తే నష్టగిల్లినవాళ్ళనే ముందుగా ఈ వ్యాధి పరిష్కరించినట్లా అందనా, ఏదిఏమైనా అది అంటురోగమే కానీ అతిర్జీలాటి వ్యాధికాదు. క్యాన్సర్ లాంటి రోగమూకాదు.

అనేక ఆధునిక అభివృద్ధి విధానాలు, ఆర్థిక ఉత్పత్తి అద్భుతపు పద్ధతులు, అలవిమాలిన వనరులు, సాంకేతిక నిపుణత, అతితెలివితోపాటు మితిమీరిన, హద్దులాలిన, ఆదుపుదప్పిన శృంగార విశృంఖలానికి, విశృంఖల విడితనానికి, పరమ నికృష్టమైన మాదకద్రవ్య వినియోగానికి, స్వలింగ సంపర్కం లాంటి వింతపద్ధతులకుకూడా ఘాటైనం లో అమెరికాయే ప్రఖ్యాతి వహిస్తుంది. ఇట్లా వపుంసకత్వానికి ఊహాలోకాలో విహరింపజేసే మత్తుమందుల వాడకానికి, ఐరితగించిన కామవిన్యాసాలకు ఆలవాలమైన అమెరికాలోనే ఈ వ్యాధి ఎక్కువగా వుండడాన్నిబట్టి, ఐదేశంలో పోలిన నాగరిక ముసుగులోని యూరపుదేశాల్లో ప్రస్తుతం భయమనేజ్వరం చోటుచేసుకుని వుంది. ఇప్పుడు ముద్దులుకూడా మునగేసుకున్నాయి. హాలీవుడ్ సినీతారల్లో ఒకరిద్దరికివ్యాధిసోకినట్లురుజువైందికూడా

(కొరవ వచ్చేవారం)

పంచాంగం

అర్ద్రకార్తె

6-7-1986 వ తేది ఆదివారము ఉ. 5-29 ని. ల వరకు అర్ద్ర కార్తె ఉండును.

జూన్ తిథులు

28	శని	సప్తమి	రా. 10-15	గం.వ.
29	ఆది	అష్టమి	రా. 10-04	..
30	సోమ	నవమి	రా. 19-51	..

జులై తిథులు

1	మంగళ	దశమి	రా. 11-58	గం.వ.
2	బుధ	ఏకాదశి	రా. 1-26	..
3	గురు	ద్వాదశి	రా. 3-12	..
4	శుక్ర	త్రయోదశి	తె. 5-16	..

-నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

పొట్టేపాళెం గ్రామపంచాయితి

టెండరు ప్రకటన

పొట్టేపాళెం గ్రామపంచాయితీకి సంబంధించి 1986-87 సంకు వీధి దీపములకు కావలసిన ఈ క్రింది పరికరములు సప్లయి చేయుటకు 9-7-86తేది మధ్యాహ్నం 3 గంటలలోగా ఆథరైజ్డు డీలర్లనుండి సీల్డు టెండరు కోరబడుచున్నవి. టెండర్లు అదేరోజు సాయంత్రం 3-30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును, టెండరు డిపాజిట్టు రు. 50/-లు చెల్లించవలెను. మిగత వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

సరఫరా చేయవలసినవాటి వివరం:
40 w. 4' ట్యూబులు 60 చోకులు 38, 40 w. హ్యాపులుఇల్చులు 100, స్టార్టరు 50, వైరు 100 మీటర్లు

కె. సురేష్
సర్పంచ్

న్యూఢిల్లీ టైమ్స్‌కు న్యాయచెర తప్పింది!

దేశంలో జరిగే అత్యాచారాలు, అక్రమాలను పత్రికలు బయటపెట్టకపోతే ఏదేమైనా ఎలా జరుగుతుందో? మన దేశం గొప్ప ప్రజాస్వామ్యదేశంగా కీర్తింపబడుతోంది. వాస్తవమైన వార్తలను అందరి దృష్టిలోకి తీసుకురావడం పత్రికల బాధ్యత. వానికి కుటిల రాజకీయ వర్గాలు అడ్డుతగులుతాయి. అందుకని భయపడి పాత్రికేయులు తమధర్మాన్ని విరమించుకోవాలా? పత్రికా స్వాతంత్ర్యాన్ని విస్మరించాలా? పత్రికా స్వాతంత్ర్యం కోసం ఎన్నో పత్రికలు ఎన్నో త్యాగాలు చేశాయి. ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నాయి. ఎన్నో ఒడిదుడుకులను అధిగమించాయి. ఎన్నో ప్రలోభాలకు లొంగలేదు. అందుకే ఈనాడు పత్రికలు ప్రజాస్వామ్యానికి నాలుగవ స్తంభంగా పరిగణించబడుతున్నాయి. ఈ పత్రికలు ప్రజాస్వామ్యానికి ఎంతో సేవ చేశాయి. ఎన్నో అక్రమాలను బయటపెట్టాయి. ఎన్నో అన్యాయాలను ఎదిరించాయి. ఎన్నో అవినీతిపరులను ఎండగట్టాయి. ఎన్నో ప్రభుత్వాలను కూలదోశాయి. ఎన్నో ప్రభుత్వాలను ఏర్పాటు చేశాయి. ఎన్నో ప్రభుత్వాలను నిలబెట్టాయి. ఎన్నో ప్రభుత్వాలను కాపాడాయి. ఎన్నో ప్రభుత్వాలను రక్షించాయి. ఎన్నో ప్రభుత్వాలను పడగొట్టాయి. ఎన్నో ప్రభుత్వాలను ఎన్నుకున్నాయి. ఎన్నో ప్రభుత్వాలను ఎన్నుకోకుండా చేశాయి. ఎన్నో ప్రభుత్వాలను ఎన్నుకోవడానికి ప్రజలకు సహాయపడ్డాయి. ఎన్నో ప్రభుత్వాలను ఎన్నుకోవడానికి ప్రజలకు సహాయపడకుండా చేశ



రామశేషారెడ్డి, శారద
వీరి వివాహం ఇటీవల నెల్లూరులో జరిగింది.

ప్రేన్నాగా ఆయన చిత్రాలలో విషయం. ఆనందం కలిగిస్తుంటాయి. సన్నివే శాలు సున్నితంగా, ప్రేక్షకుడి హృద యాన్ని సూటిగా తాకేవిధంగావుంటాయి, ఈ చిత్రంలో అటువంటి 'టచింగ్ పీస్' అనలేదేవు. అందువల్లేనాలు హీరో, హీరోయిన్లు వికలాంగులైనా, ఆ పాత్రల పట్లగాని, వాటి చేష్టలవల్లగానీ ప్రేక్షకు డికి ఎటువంటి అనుభూతి కలగడంలేదు. వివర్స్. జ్యోతి దాసుకూడా అంతే. దాని ప్రభావం ఎవరిమీదాలేదు.

—డోలేంద్ర.

పినాకినీతీరం

(4వ పేజి తరువు)

తనసుగూర్చి తాను చెప్పుకున్న మాటలు చదివినప్పుడు ఆయనను బాగ ఎరిగిన వారికి నవ్వువస్తుంది. ఆయన ఎవర్ని నొప్పించలేదట. కష్టపెట్టలేదట. ఈ మాటలు కొంతవరకు నిజమే తల్లగా కొంతంగా అతిసామ్యంగా అమితవినయంగా లాగిలాగి ఇంతకంటే మంచివాడు వున్నాడా అన్నట్లుగా మాట్లాడుతాడు శ్రీనివాసులురెడ్డి. లోపల మాత్రం కత్తితో గొంతుకోయడుకాని, నాగితంతో చేతలతో అంతపనీచేస్తాడు. ఈర్ష్య ద్వేషం, కక్ష, కార్పణ్యం, పగ సాధింపు ఇవన్నీ ఆయన శాంత సాధు సుందరరూపంలో మృదుభాషణంలో కన పడకుండా దాగివున్న సహజస్వభావాలు. స్వజనానికి ఆయన ఆత్మబంధువనుకోండి. ఒక్కమాటలో చెప్పాలంటే శ్రీనివాసులు రెడ్డిలో వెతికినా విశాలదృష్టి సమున్నత భావం కనపడదు. సమితి అధ్యక్షుడుగా మొదలు రెవిన్యూ మంత్రివరకు ఈ ఇరవైరెండేళ్ళనుండి ఆయన్ను దగ్గరగా, దూరంగా నిరంతరం చూస్తున్న అనుభ వంతో ఈమాటలు చెప్పవలసివస్తున్నది.

పంచాయతీ రాజ్యాలు

(7 పేజి తరువు)

ఎన్నికల ప్రవేశపెట్టడంద్వారా అంతకు ముందు వున్న అవినీతి అక్రమ ధోరణు లకు అవకాశం లేకుండా చేయడమేగాక, సమితి అధ్యక్షుల్ని నిజమైన ప్రజాప్రతి నిధిని చేశారు. రామారావుగారు మండ లాల స్థాపనలో సమితులకు, అంజయ్య ఏర్పాటుచేసిన నిజమైన ప్రజాప్రతినిధు లకు నిజమైన అధికారాలు ఇచ్చివుంటే చరితార్థులై వుండేవారు! కాని ఆయన పద్ధేళ్యం అదికాదుగదా!

ప్రజాప్రతినిధులను విశేషాధికారా లిస్తే పరిపాలన మరీ దుర్భరమైపోతుందనే అభిప్రాయంవుంది. అదీ నిజమే! కాని అధికార దుర్వినియోగం చేసేవాడిని చెప్పుతో కొట్టడానికి ప్రజలున్నప్పుడు ఎవ రైనా వొళ్ళు దగ్గర పెట్టుకుని బాధ్యతలు సక్రమంగా నిర్వహించక తప్పదు!

సిరివెన్నెల

(9వ పేజి తరువు)

దర్శకుడి మూర్ఖత్వంక్రింద జమకట్టాలా?

అసలు కథాగమనం వదిలే స్థలాన్ని సమగ్రంగా, సందర్భోచితంగా ప్రేక్ష కుల కళ్ళఎదుట నిలపడంలోనే దర్శ కుడు విఫలమైనాడు. ఒకవైపు పురాతన కట్టడాలు, ఇంకొకప్రక్క తెలుగు గ్రామీణ వాతావరణం- రెండింటికి అతకనేలేదు.

ఈచిత్రంలో ప్రత్యేకత హీరో వరాయి నటుడుకావడం. గ్రుడ్డివాడుగా సర్వదమన్ బెనర్జీ మూగదానిగా సుహాసిని- ఇద్దరూ బాగానటించారు. మూన్‌మూన్‌సేన్ ముద్దుగా వుంది.

సాధారణంగా విశ్వనాథ్ చిత్రాలలో వుండే సెంటిమెంట్లు, ప్రకృతిసోయగాలు పాత్రలకట్ల ప్రేక్షకులలో సానుభూతి కల్గించే సంఘటనలు, అందమైన సన్ని వేశాలు, సంస్కృత భూయిష్టమైన పాటలు.... ఇవ్వాదులన్నీ 'సిరివెన్నెల' లోనూ వున్నాయి; కానీ సిరిసిరిమువ్వ నుంచి స్వాతిముత్యంవరకు అన్ని చిత్రా లలో ఇవన్నీ సమపాళ్ళలో వుండడమే గాక, పాలు నీళ్ళలాగా కలిసిపోతాయి. ఈ చిత్రంలో మాత్రం ఇవన్నీ దేనికది విడిగా, అతుకులాడిన బొంతవలె

• ఉత్తరక్రియలు •



మా తండ్రి

మారంరెడ్డి చెంచురామరెడ్డిగారు

పాపిరెడ్డిపాలెం

18-6-86 తేది ఉ॥ 5 గం॥కు స్వర్గస్తులైనారు.

వారి కర్మక్రతువులు

8-7-86 తేది మంగళవారం నిలుపు

9-7-86 తేది బుధవారం పందిరి

10-7-86 తేది గురువారం ఎత్తురేవు

పాపిరెడ్డిపాలెంలోని మా స్వగృహమున జరుగును.

కావున బంధుమిత్రులకు తెలుపడమైనది

మారంరెడ్డి రాధాకృష్ణారెడ్డి, ఓబులురెడ్డి, కోదండరామిరెడ్డి,

మరియు కుటుంబసభ్యులు

టాటా	రవాణా సామర్థ్యం	ఖర్చు
807	4.4 టన్నులు	రూ. 1,49,350*
909	5 టన్నులు	రూ. 1,75,645*
విదేశీ అసెంబ్లి వాహనాలు	రవాణా సామర్థ్యం	ఖర్చు
బ్రాండ్ X	3 టన్నులు	రూ. 1,86,000
బ్రాండ్ Y	3 టన్నులు	రూ. 1,85,000
బ్రాండ్ Z	$2\frac{1}{2}$ టన్నులు	రూ. 1,56,000

* ఛాసిస్ మాత్రమే.

టాటా 807 మరియు 909 వాహనాలు. ఖర్చు తక్కువ, పనితనం ఎక్కువ.

మీరు ఏ మేరకు సరకు రవాణా సామర్థ్యం కావాలనుకుంటున్నా, టాటా వాహనం మీద పెట్టుబడి పెట్టడం ఎంతో ఉత్తమం అనడానికి తిరుగులేని కారణాలున్నాయి.

ఒకటి, వాటి టన్నేజ్ సామర్థ్యాలు ఎంతో ఎక్కువ అయినప్పటికీ, వాటి ధరలు మాత్రం ఎంతో ఎంతో తక్కువ.


రెండవది, టాటా వాహనాలన్నీ మీ కోసం ప్రత్యేకంగా రూపొందించినవి. భారతదేశంలోని అసాధారణమైన రోడ్లకూ, సరకు రవాణా (లోడింగ్) పరిస్థితులకూ అనువుగా మలచబడినవి.

విటన్నిటికి వరస్వరం మార్చుకోవడానికి వీలయ్యే కొన్ని సమిష్టి విడిభాగాలు ఉన్నాయి. ఆ విడి భాగాల ధరలు కూడా ఎంతో సరసమైనవి. పైగా, వీటి వెనుక, దేశంలోనే అతిపెద్దది, విస్తృతమైనది అయిన సేల్స్ అండ్ సర్వీస్ (విక్రయానంతర సేవా సౌకర్యం) వ్యవస్థ ఉంది.

అంతేకాదు, టాటా 807 మరియు 909 వాహనాలు ఇతర ప్రత్యేక ప్రయోజనాలతో కూడా వస్తాయి. ఉదాహరణకు, ఎంతో తేలిక షరతుల మీద వాయిదా- కొనుగోలు సౌకర్యం, మనంతట మనమే అమర్చుకోవడానికి వీలయ్యే అల్యూమినియమ్ ట్రక్ బాడీ.

అవును, ఏవిధంగా చూసినా మీకే విజయం.

టాటా 807 మరియు 909 వాహనాలు
వెలకు మించిన విలువ నిచ్చే వాహనాలు.



CHAITRA B 934 TEL

నెల్లూరు, ప్రకాశం, చిత్తూరు జిల్లాలకు ఆథరైజ్డు డీలర్లు :

యం. జి. బ్రదర్సు, నెల్లూరు

కర్నూలురోడ్డు - ఒంగోలు - ఫోను : *3186*

దర్గామిట్ట - నెల్లూరు - ఫోను : *4976, 6413*

నాయుడుబిల్డింగ్స్ - చిత్తూరు - ఫోను : *2686*

ఎడిటర్ సంపాదకుడు. ముద్రాపకుడు, ప్రకాశకుడు నెల్లూరు శ్రీ గాంధీమోహన్. జమీన్ రైతు ప్రెస్. 17/170, బృందావనం వీధి నెల్లూరు- 524001